కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
బుధవారం 24, డిసెంబర్ 2025 | 16 పేజీలు



## అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్న ఏడుకొండల మెట్ల మార్గం

**తిరుమల మెట్ల మార్గంలో భక్తుల భద్రతపై ఆవేదన వ్యక్తం చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

2వ పేజీలో...



# కూల్ వెదర్... డేంజర్ బెల్స్

**వామ్మో మరీ,,, ఇంత చలి!**

**చలికి బేజారవుతున్న జనం**

**డిసెంబర్ నెలంతా ఇంతే..**

**మల్యాల, ప్రభాతవార్త :** వారం రోజుల నుండి కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది, దీనికి తోడు పొగ మంచు దట్టంగా కమ్ముకోవడంతో సాయంత్రం 6 నుండి తెల్లవారు 7వరకు వాతావరణం మంచుకొండల్లా మరి చలి తీవ్రత పెరగడం వల్ల ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు, పగటి ఎండలో కూడా ఈదురుగాలులు వ్యాపించడం వల్ల చలి తీవ్రత మరింత పెరిగింది, దీంతో అనేకమంది జలుబు, జ్వరాలు తో అనారోగ్య బారిన పడుతున్నారు,

జగిత్యాల జిల్లాలో అనేక ప్రాంతాలలో 10 డిగ్రీల లోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా, రాబోయే మరో మూడు రోజులు కూడా చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు, మంచు గడ్డ లాంటి చలి, పొగ మంచు రాత్రి వేళలో వెళ్లే వాహనదారులు కూడా అవస్థలు పడుతున్నారు, ఇదిలా ఉండగా, రోజు రోజుకి పెరిగిపోతున్న చలి తీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, చంటి పిల్లలు, వృద్ధులు

2 లో..



2 లో..

# నేరాలు 5.05 శాతం.. తగ్గింపు

- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సమర్థ పనితీరు
- పండుగలు, ఎన్నికలు, జాతరలు ప్రశాంతంగా - అవాంఛనీయ సంఘటన లేకుండా ముగిసిన ఏడాది
- మహిళలు, చిన్నారుల భద్రతే ప్రథమ లక్ష్యం,
- డ్రగ్స్ పై జీరో టాలరెన్స్ విధానం అమలు
- సురక్షిత ప్రయాణం'తో రోడ్డు ప్రమాదాల తగ్గింపునకు చర్యలు
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త

జిల్లాలో గత సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత చర్యలు సాధించిన ప్రగతిని మంగళవారం రోజున జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ వార్షిక ప్రెస్మీట్ ద్వారా వివరాలను వెల్లడించారు. గత సంవత్సరం జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహించారని పండుగలు, ఎన్నికలు, జాతరలు, భారీ సమావేశాల



2 లో..

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా

# ప్రత్యేక చర్యలు

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటుగా జిల్లాలో అవగాహనా ర్యాలీలు నిర్వహిచడం జరిగిందని ఎస్పీ మహేష్ బి గితే అన్నారు . రాజన్న సిరిసిల్ల జిల్లా వార్షిక నివేదికను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వివరించారు. స్నేహపూర్వక విధానం పోలీసుల పారదర్శక పనితీరు విధానం వలన ప్రజలలో పోలీసులపై విశ్వాసం పెరిగిందన్నారు . జిల్లాలో గ్రామస్థాయిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారి వ్యవస్థ బలోపేతం చేసి శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

## నేరాలు 5.05 శాతం తగ్గింపు

**(మొదటి పేజీ తరువాయి..)**

సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరిగిందని జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముఖ్యంగా హత్యలు,దోపిడీలు,చైన్ స్నాచింగ్,ఆన్‌లైన్ మోసాలు వంటి కేసుల్లో నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం అదే విధంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో కూడా గణనీయమైన పురోగతి సాధించామన్నారు మహిళలు,బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,ఇందుకోసం షీ టీమ్స్ ,ఏ హెచ్ టి యు,భరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలపై జరిగే నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం అమలు చేయడం జరిగిందని.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందనిఅదే విదంగా జిల్లా పోలీస్ శాఖ ద్వారా సురక్షి త ప్రయాణం,పోలీస్ పాఠశాల వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంలో విజయం సాధించామన్నారు టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్ దిశగా అడుగులు వేయడం సీసీటీవీ నెట్‌వర్క్,సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంటూ జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచుతూ ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించడంలో జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది అహర్నిశలు కష్టపడి చేసిన సేవలు ఉన్నాయి అని వారి నిబద్ధతకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.అదే విదంగా జిల్లా ప్రజలు పోలీసులకు అందిస్తున్న సహకారం అభినందనీయం అని భవిష్యత్తులో కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. జిల్లాలో 2025 సంవత్సరంలో 5,620 నేరాలు నమోదు కాగా, 2024లో నమోదైన 5,919 కేసులతో పోలిస్తే 229 కేసులు తగ్గాయని జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ 770 కేసులు అత్యల్ప నేరాలు బుగ్గారం పోలీస్ స్టేషన్ 135 కేసులు నమోదు కావడం జరిగిందని హత్యలు,అత్యాచారాలు,అపహరణలు వంటి తీవ్ర నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేయడం జరిగిందని.2025లో మొత్తం 29 హత్య కేసులు కాగా.కుటుంబ కలహాలు,ఆస్తి వివాదాలు,కట్న హత్యలు, చిన్నచిన్న గొడవలు ప్రధాన కారణాలుగా ఉన్నాయని తెలిపారు.2025లో 381 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా,వాటిలో 187 కేసులు చేధించి రూ.2,92,37,439 విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగిందని.ఎస్సీ,ఎస్టీ 104 కేసులు నమోదు కాగా, గత ఏడాదితో పోలిస్తే 5 కేసులు తగ్గాయని,పీడీఎస్ రైస్ 19 కేసులు నమోదు చేసి,1,135.69 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇసుక అక్రమ రవాణా 234 కేసులు,410 నిందితులు, 260 వాహనాలు స్వాధీనం చేసుకోగా గేమింగ్ యాక్ట్ లో 167 కేసులు నమోదు చేసి, 30,62,036 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ మొత్తం 9,290 కేసులు నమోదు చేయగా,14 మందికి జైలు శిక్షలు విధించబడ్డాయి అని రోడ్డు ప్రమాదాలు 2024తో పోలిస్తే 2025లో ప్రమాదాల సంఖ్య పెరిగినప్పటికీ,మృతుల సంఖ్య తగ్గిందని తెలిపారు.మాదక ద్రవ్యాల రవాణాలో ఇప్పటివరకు 24.220 కిలోల గంజాయి స్వాధీనం చేసి, 86 కేసులు, 203 నిందితులను అరెస్ట్ చేశామని మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో 189 యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరిగింది. వీటితో పాటు పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.యువతలో గంజాయి దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి.ఇందులో విజేతలకు ప్రథమ బహుమతి 15,000,ద్వితీయ బహుమతి 10,000,తృతీయ బహుమతి 5,000 అందజేయడం జరిగిందన్నారు. జనవరి, జూలై నెలల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్!! ముస్కాన్-11 కార్యక్రమాలు నిర్వహించి,76 మంది పిల్లలను రక్షించి, వారి కుటుంబాలకు అవగాహన కల్పించడం జరిగింది ఇటీవల జరిగిన 385 గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా 21 కేసులు నమోదు చేసి 21 మంది నిందితుల నుంచి 2,07,643.50 విలువైన 318.76 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ మద్యం స్వాధీనం చేసుకుని 34 కేసులు నమోదు చేసి 34 మంది నిందితుల నుంచి 80,800 విలువైన 199.5 లీటర్ల ఐడి మద్యం ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలో 5 సంవత్సరాల బాలిక హత్య కేసును 24 గంటల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడం ప్రజల ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు.ఆదేవిదంగా 25 చోరీ కేసుల్లో నిందితుడిని పట్టుకుని 25 లక్షల విలువైన బంగారం స్వాధీనం చేసుకున్నామని జగిత్యాల పట్టణంలో జరిగిన దకాయితీ కేసును ఛేదించి 8 మందిని అరెస్ట్, నిందితుడిపై పిడి ఆక్ట్ నమోదు చేశామని తెలిపారు. ఈ సంవత్సరంలో 1,351 సైబర్ ఫిర్యాదులు వచ్చాయని,వాటిలో 1.72 కోట్ల నగదు బాధితులకు తిరిగి అందించామని తెలిపారు. మొత్తం 1,079 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.మొబైల్ ఫోన్ల రికవరీ: చోరీకి గురైన1551 మొబైల్ ఫోన్లను మొబైల్ ఫోన్లు గుర్తించి, 3.10 కోట్ల విలువైన ఫోన్లు బాదితులకు అందించామని తెలిపారు లోక్ అదాలత్ !! కోర్ట్ వెర్టికల్ పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణలు చేపట్టి, పటిష్టమైన న్యాయ నిరూపణ ద్వారా ఈ సంవత్సరం 100 కేసులలో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం.ఐదు విడతల లోక్ అదాలత్‌ల ద్వారా 9,595 కేసులు పరిష్కరించామని తెలిపారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా జగిత్యాల జిల్లాలో 11 మంది ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ నిర్వహణ విధుల్లో జిల్లా పోలీసుల పర్యవేక్షణలో చురుకుగా భాగస్వాముల్ని చేశారు. హైదరాబాద్ తరువాత ట్రాన్స్‌జెండర్లను భాగస్వాముల్ని చేసిన రెండవ జిల్లాగా జగిత్యాల నిలిచింది ,రోడ్ సేఫ్టీ లో భాగంగా, అత్యవసర పరిస్థితుల్లో బాధితులను వెంటనే రక్షి ంచేందుకు జిల్లా పోలీసులు రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు, హోటల్ కార్మికులు, పంక్చర్ షాప్ కార్మికులు, పెట్రోల్ బంక్ సిబ్బంది వంటి ఫస్ట్ రెస్పాండర్స్‌తో పాటు పోలీస్ సిబ్బందికి సీపీఆర్, ప్రథమ చికిత్స శిక్షణ అందించి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అన్నారు. 2025 సంవత్సరంలో జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామపంచాయితి ఎన్నికలు విజయవంతం చేయడం జరిగింది అని అన్నారు .2025 సంవత్సరంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ జిల్లా షీ టీం విద్యసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమాల ద్వారా మహిళల్లో,విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం పూర్తి స్థాయిలో పోలీస్ సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలోగ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగింది అన్నారు .గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం నేరాలు (14.03!!) గణనీయంగా తగ్గడం జరిగిందిని తెలిపారు .గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య 13.94!! తగ్గడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్ ప్రమాదాల నివారణకు వాహనాల వేగాన్ని తగ్గించడానికి ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైన్ బోర్డ్స్, రబ్బర్ స్ట్రిప్స్ ,అప్రోచ్ రోడ్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ప్రాపర్టీ రికవరీ: 2024లో 428 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 273 కేసులు చేధించి రూ. 4853205 విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగిందన్నారు . రికవరీ శాతం(31.58!!). 2025 సంవత్సరంలో 339 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 144 కేసులు చేధించి రూ. 39,53,137=00 విలువైన ఆస్తి రికవరీ చేశామన్నారు . జిల్లాలో వివిధ సందర్భాలలో దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వార ఈసంవత్సరం 799 మొబైల్ ఫోన్స్ గుర్తించి 611 ఫోన్స్ బాధితులకు అప్పజెప్పడం జరిగింది అని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2218 ఫోన్స్ బాధితులకు అందజేసి ,83!! ఫోన్స్ రికవరీతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు.అమాయక ప్రజలనే లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితులపై జిల్లా సైబర్ బృందం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ చాకచక్యంగా దర్యాప్తు చేపట్టింది. ఫలితంగా మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో నిందితులను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేశామన్నారు .సమాజంలో నేరాలకు పాల్పడిన ఎవరూ శిక్షల నుండి తప్పించుకోవద్దని , పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణలు చేపట్టి, పటిష్టమైన న్యాయ నిరూపణ ద్వారా ఈ సంవత్సరం 95 కేసులలో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు . 3 హత్య కేసులలో నిందితులకు జీవితకాల శిక్ష విధించబడిందన్నారు .లోక్ అదలత్ లో 2024 సంవత్సరంలో క్లూస్ టీమ్ 175 కేసులకు గానూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 32 కేసులను చేధించి నేరస్తులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు .2025 సంవత్సరంలో క్లూస్ టీమ్ 104 కేసులకు గానూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 14 కేసులను చేధించి నేరస్తులను అరెస్ట్ చేశామన్నారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ సహాయంతో 27,599 మందిని తనిఖీ చేయడం జరిగిందన్నారు . లైవ్ స్కానర్ సహాయంతో 796 మంది అనుమానిత వ్యక్తులను, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 41 మందిని మరియు 757 మంది నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తీసుకుని తనిఖీ చేశామన్నారు . పెండింగ్ నాన్‌బెయిలబుల్ వారంట్లు 388 ఎగ్జిక్యూట్ చేశామన్నారు .రౌడీ షీట్స్ జిల్లాలో తరుచు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మొత్తంగా 121రౌడీ షీట్లు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.పీడీ యాక్ట్‌శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో 04 పీడీ యాక్టులు నమోదు చేశామన్నారు . డయల్100 డయల్ 100 కాల్ ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంనుండైనా నేర సమాచారం అందుకున్న 5 నిమిషాల వ్యవధిలో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అక్రమ వడ్డీఅధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై 12 కేసులు నమోదు చేశామన్నారు .12 కేసుల్లో నిందితులకు 1,80,000 జరిమానా విధించామన్నారు .పీడీఎస్ రైస్ అక్రమ రవాణా కేసులు 55 పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై 55 కేసులు నమోదు చేసి 76 మందిని అరెస్ట్ చేసి 438 క్వింటాళ్ళ పీడీఎస్ రైస్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. హెల్త్ క్యాంప్ జిల్లాలో నిరంతరం విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ వహించకూడదని మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి జిల్లాలోని పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.రక్తదాన శిబిరంరాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 450 మంది పోలీసులు, యువకులు పాల్గొని రక్తదానం చేశారు.కమ్యూనిటి పోలీసింగ్ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీస్ శాఖ కర్తవ్యమని భావించి వరదల్లో చిక్కుకున్న ప్రజలను అప్రమత్తం చేసి సురక్షి త ప్రాంతాలకు తరలించాం అన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సుమారు 38 కుటుంబాలను సురక్షి త ప్రాంతాలకు తరలించామన్నారు.

ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా 8 మందిని సురక్షి తంగా రక్షి ంచామన్నారు . 2025 గ్రామపంచాయతి ఎన్నికలు మూడు విడుతలో జరుగగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ అండ్ ఫెయిర్ , అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 900 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసి విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశామన్నారు .

జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను అందజేస్తామన్నారు.జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు మద్దతుగా ప్రధాన కూడళ్లలో మరియు జిల్లా సరిహద్దుల్లో సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, వేములవాడ ఏ ఎస్పి రుత్విక్ సాయి, సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత నిరక్ష్యానికి గురవుతున్న ఏడుకొండల మెట్ల మార్గం

**(మొదటి పేజీ తరువాయి..)**

తిరుమల తిరుపతి దేవస్థానం ఏడుకొండల మెట్ల మార్గం అత్యంత నిరక్ష్యానికి గురైందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. కాకా వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సందర్భంగా, తిరుమల మెట్ల మార్గంలో నెలకొన్న దయనీయ పరిస్థితులపై పెద్దపల్లి లోక్‌సభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తితో మెట్ల మార్గం ద్వారా కొండలెక్కుతున్న సమయంలో అక్కడ ఏర్పడిన పరిస్థితులు తన మనసును తీవ్రంగా కలచివేశాయని ఆయన తెలిపారు. మెట్ల దారి పొడవునా ప్లాస్టిక్ వ్యర్థాలు, కన్‌స్ట్రక్షన్ వేస్ట్ పేరుకుపోయి ఉండటం వల్ల భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని అన్నారు. టాయిలెట్ ఇన్నోవేషన్ల పేరుతో ఏర్పాటు చేసిన కమోడ్లు, మెట్ల మధ్యలో పెట్టిన స్టీల్ ట్రేల కారణంగా భక్తులు సరిగా నడవలేని ప్రమాదకర పరిస్థితి నెలకొందని, కాళ్లకు గాయాలయ్యే అవకాశం అధికంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా, కనీసం ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలు కూడా మెట్ల మార్గంలో అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి మెట్టు వద్ద భక్తులు బస్సులు, కార్ల మధ్య నుంచి ప్రాణాలకు తెగించి రోడ్డు దాటాల్సి వస్తోందని, ఇది భక్తుల భద్రతపై తీవ్రమైన నిరక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పరిస్థితులపై ఏపీ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు.

అవసరమైతే ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించి, తిరుమల మెట్ల మార్గంలో తక్షణమే మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భక్తుల భద్రత, శుభ్రత, గౌరవంతో దర్శనం జరగడం అత్యంత ప్రాధాన్యమని, తిరుమల వంటి పవిత్ర క్షేత్రంలో ఇటువంటి పరిస్థితులు కొనసాగడం అనర్థమని ఆయన స్పష్టం చేశారు.

## కూల్ వెదర్... డేంజర్ బెల్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

అనారోగ్య పాలవుతున్నారు, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు వాతావరణం మార్పువల్ల చలి తీవ్రతతో దగ్గు, జలుబు, జ్వరం, ఊపిరితిత్తుల వంటి సమస్యలతో వైద్యానికి పట్టణాలకు పరుగులు పెడుతుండగా,

అక్కడ ప్రైవేట్ ఆస్పత్రి ల్లో అనవసరపు పరీక్షలను జరిపించి, అడ్డగోలు మందులతో ఖర్చుల పాలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు, కాగా వ్యాధుల బారిన పడకుండా అన్నిటికి మించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి , చలికి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు, చలిలో వ్యాయామం చేయడం కూడా మంచిది కాదని, మంచు చలి కి ప్రయాణాలు రద్దు చేసుకుని జాగ్రత్తలు పడాలని సూచిస్తున్నారు, ఇక పల్లెల్లో యాసంగి పంటల సాగుకు నారు పోసేందుకు వెళ్లే రైతులు కూడా ఈ సీజన్లో పెరిగినంత చలి ఎన్నడూ చూడలేమని అంటున్నారు, ఉదయం వేళనే పంట పొలాలకు వెళ్లే రైతుల కూడా చలికి వనికి పోతున్నారు,

# సొంత డబ్బులతో గురుకుల విద్యాలయాలకు 40 గ్రీజర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్,ప్రభాతవార్త



మండలంలోని గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయం లో17 గ్రీజర్లను, భూపతిపూర్ లోని జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో23 గ్రీజర్లను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తన సొంత ఖర్చులతో మొత్తం 40 గ్లిజర్లను కొనుగోలు చేసి ఆయా విద్యాలయాలకు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు విద్యాలయాల్లో కరెంటు, ప్లంబర్ పనులకు సైతం నిధులను సొంత ఖర్చులు వెచ్చించి సమకూర్చానని గ్రీజర్లు, ఇతర పనులకు 8 లక్షలమవెచ్చించానన్నారు. చలికాలంలో విద్యార్థులు చన్నీల స్థానాలు చేయడం ఉండకూడదనే ఉద్దేశంతో గ్రీజర్లను పంపిణీ చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. భూపతిపూర్ విద్యాలయంలో ఫ్యాన్లు, అవసరమైన వంట సామాగ్రి కొనుగోలుకు అప్పటికప్పుడే ఆయన సొంత ఖర్చులను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. రెండు రోజుల్లో వీటిని సమకూర్చానున్నట్టు తెలిపారు. విద్యాలయాల్లో సమస్యల పరిష్కారానికి, వసతులు ఏర్పాటుకు ఏ సమయంలోనైనా తనను సంప్రదిస్తే తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే విద్యార్థుల భవిష్యత్తును మాత్రం ఉపాధ్యాయులు మంచిగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. దాదాపు 200 కోట్ల రూపాయలతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. దీనివల్ల విద్యారంగం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధత తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ సెంటిమెంట్‌ను రాజేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

**టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



గతంలో తెలుగు దేశం, చంద్రబాబు నాయుడుపై అబద్ధాలు ప్రచారం చేసి, చేసి అధికారంలోకి వచ్చిన కెసిఆర్, మళ్లీ అవే అబద్ధాలు ప్రచారం చేస్తూ సెంటిమెంట్‌ను రాజేసి అధికారంలోకి రావాలని చూస్తున్నాడని టిడిపి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు. పెద్దపల్లిలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలదోపిడీ చేస్తున్నాడని ఆరోపిస్తూ మళ్లీ ప్రాంతీయ విబేధాలు సృష్టించే ప్రయత్నాలను చేస్తున్నారని తీవ్రంగా ఖండిరచారు. అదికారం కోల్పోయాక 2 సంపత్సరాల నుంచి ఫాంహౌస్‌లోనే ఉంటూ మరల ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగోటి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా చంద్రబాబును విమర్శించటమేమిటని ప్రశ్నించారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడే విజన్ ఉన్న ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడును విమర్శించే నైతికత లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోళ్ల కిషన్ రావు, కొప్పుల మురళీ, మల్లారెడ్డి, తోట వెంకటేష్ పటేల్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# సింగరేణి అడ్డగోలుగా నిధులు ఖర్చు చేయడం మానాలి

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చెప్పు చేతుల్లో సింగరేణి యాజమాన్యం అడ్డగోలుగా నిధులు ఖర్చు చేయకుండా అన్నింటిలోను పొదుపు పాటించాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం దుబారా ఖర్చులు తగ్గించుకుంటున్నామనే నేపథ్యంలో సింగరేణి ఆవిర్భావ వేడుకలకు బడ్జెట్ నిధులను తగ్గించి తక్కువ నిధులను విడుదల చేయడం వల్ల అనుకున్న మేరకు చేయలేకపోవడంతో కార్మికులు నిరాశకు గురయ్యారన్నారు. గతంలో అట్టహాసంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు దసరాకు బడాఖానా,జాబు మేళాలు, నియామక పత్రాలు హైదరాబాదులో ఇవ్వడం, మెస్సి వేడుకలకు ఖర్చుంచేయడం వంటి వాటికి పెద్ద ఎత్తున ఖర్చులు చేసిన యాజమాన్యం ఇప్పుడు ఆవిర్భావ వేడుకలకు నిధుల తగ్గించి ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం సరైనది కాదన్నారు. గనులపై మస్టర్ పడి పని చేయకుండా తిరిగే నాయకులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని, గుర్తింపు సంఘం స్ట్రక్చర్ సమావేశాలు బహిష్కరించి ఏమి సాధించలేదని ఇప్పుడు సింగరేణికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆవిర్భావ దినోత్సవం బహిష్కరించడం సరికాదని, వారు చెపితే మేనేజ్మెంట్ విననప్పుడు అన్ని యూనియన్లను తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఒత్తిడి చేసి పరిష్కరిస్తే బాగుండుంటుందన్నారు. ఈ సమావేశంలో కుంట ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లిలోని జెండా చౌరస్తా వద్ద నూతన కూరగాయల మార్కెట్ సంబంధించిన పనులపై పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జెండా చౌరస్తా వద్ద నూతనంగా కూరగాయల, మాంసాహార మార్కెట్‌కు సంబంధించి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన సందర్భంగా డిపిఆర్‌లు, నమూనా పరిశీలించి నెల రోజుల లోపు పనులు మొదలుపెట్టి పట్టణ ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకరావాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్‌కు సన్మానం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సంపత్ రావును పెద్దపల్లి వ్యాన్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి, సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ మస్రత్, అధ్యక్షులు ఎండి.ఆరిఫ్ అలీ, ఉపాధ్యక్షులు అజయ్, కలువల శంకర్, లింగమూర్తి, రాజమల్లు, రాజబాబు, రమేష్, రఘు, మనుమంతు, చంద్రశేఖర్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి జలంధర్ (40) అను వ్యక్తి ఏడు సంవత్సరాల క్రితం వివాహమైన తర్వాత కొద్ది రోజులకే విడాకులు అయ్యాయి. అప్పడినుండి ఒంటరిగా ఉంటు గత కొంత కాలం గల్ఫ్ వెళ్ళి, 18 నెలల క్రితం ఇంటికి వచ్చి, ఒంటరిగా ఉంటూ మానసికంగా బాధపడుతున్నాడు. జీవితం పై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలోని బెడ్రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి గొల్లపల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి 3 రోజుల జరిమానా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 4గురిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు మంగళవారం హాజరు పరిచినట్లు రామగుండం ట్రాఫిక్ ఎస్ఐ జి.హరిశేఖర్ తెలిపారు. ఇందులో 3గురికి 6వేల జరిమానా విధించారని, 2వ సారి పట్టుబడిని ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ పేర్కొన్నారు.

# తెలంగాణలోనే సింగరేణి ముఖ్య భూమిక

ఆర్జీ 3, ఎపిఎ జిఎంలు



**రామగిరి, ప్రభాతవార్త:** తెలంగాణలోనే సింగరేణి ముఖ్య భూమిక పోషిస్తుందని ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జిఎం కొలిపాక నాగేశ్వర రావు అన్నారు. సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సింగరేణి పతాకావిష్కరణ చేసి, అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు. సింగరేణి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను సన్మానించి, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, ఎస్ఓటూజిఎంలు ఎం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు ప్రవీణ్ వి ఫాంటింగ్, జే.రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, సుదర్శనం, బివి.సత్య నారాయణ, మురళి కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేశ్వరి తదితరులున్నారు.

# నూతన సర్పంచ్ భారీ ర్యాలీ

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి భారీ ర్యాలీ చేపట్టారు. నూతనంగా సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు మంగళ హారతులతో ఆమెకు ఇంటింటా స్వాగతం పలికారు. రత్నాపూర్, రాంనగర్‌లో ప్రజలను కలుసుకొని సర్పంచ్‌గా గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు పబ్బ స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్ కుమార్, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజ, జుట్టు యశోద, బత్తుల రాజమణి తదితరులున్నారు.

# గెలుపోటములకు అతీతంగా సేవ



**భీమారం, ప్రభాతవార్త :**

రాజకీయాల్లో గెలిచిన తర్వాతే హామీలు గుర్తుకురాని నేతలున్న ఈ రోజుల్లో, ఓడిపోయినా సరే ప్రజలకు ఇచ్చిన మాట కోసం సొంత ఖర్చుతో పనిచేసి ఓ అభ్యర్థి అందరికీ ఆదర్శంగా నిలిచారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో ఈ వింత సంఘటన చోటుచేసుకుంది. లక్కీ డ్రాలో అందని విజయంఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మన్నెగూడెం గ్రామం 5వ వార్డు నుంచి పుల్ల కిషన్ వార్డు మెంబర్‌గా పోటీ చేశారు. ఆ వార్డులో మొత్తం 266 ఓట్లు ఉండగా, 214 ఓట్లు పోలయ్యాయి. అందులో 10 ఓట్లు చెల్లకుండా పోవడంతో, మిగిలిన ఓట్లలో ఇద్దరు అభ్యర్థులకు చెరో 102 ఓట్లు వచ్చాయి. ఫలితం సమానంగా రావడంతో ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం లక్కీ డ్రా నిర్వహించగా, కిషన్ ఓటమి పాలుకావడం జరిగింది. మాట తప్పని నైజంసాధారణంగా ఎన్నికల్లో ఓడిపోగానే అభ్యర్థులు నిరాశతో ప్రజలకు దూరమవుతారు. కానీ కిషన్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. ఎన్నికల ప్రచార సమయంలో "నేను గెలిచినా, ఓడినా ఈ వార్డులోని మురికి నీటి కాలువలను శుభ్రపరుస్తాను" అని ప్రజలకు మాటిచ్చారు. అన్న మాట ప్రకారం, తన ఓటమిని హుందాగా స్వీకరించిన ఆయన, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వార్డులోని మురికి కాలువలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో వెల్లువెత్తిన ప్రశంసలుపదవి ముఖ్యం కాదు, ప్రజలకు చేసే సేవ ముఖ్యమని నిరూపించిన కిషన్ తీరుపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ఓట్లు వేసినా వేయకపోయినా, గెలిచినా ఓడినా ఊరి బాగు కోసం కష్టపడే ఇలాంటి వ్యక్తులే నిజమైన నాయకులు" అని స్థానికులు కొనియాడుతున్నారు.




## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి జలంధర్ (40) అను వ్యక్తి ఏడు సంవత్సరాల క్రితం వివాహమైన తర్వాత కొద్ది రోజులకే విడాకులు అయ్యాయి. అప్పడినుండి ఒంటరిగా ఉంటు గత కొంత కాలం గల్ఫ్ వెళ్ళి, 18 నెలల క్రితం ఇంటికి వచ్చి, ఒంటరిగా ఉంటూ మానసికంగా బాధపడుతున్నాడు. జీవితం పై విరక్తి చెంది మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలోని బెడ్రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి గొల్లపల్లి లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పలు బాధిత కుటుంబాలకు పరామర్శ



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

నియోజకవర్గం లోని కోరుట్ల మండలం జోగిన్ పల్లి, ఐలాపూర్ గ్రామాల్లో ఇటీవల పలువురు మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఐలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి ముత్తయ్య తల్లి మారంపల్లి నర్సు ఇటీవల మృతిచెందగా నర్సు కుటుంబాన్ని, మండలంలోని జోగిన్పల్లి గ్రామంలో దివంగత ఎంపీటీసీ సభ్యుడు బద్దం నాగేశ్వర్ రెడ్డి తల్లి బద్దం లక్ష్మి మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి తదితరులున్నారు

## ఓటర్ జాబితా సవరణ జాగ్రత్తగా నిర్వహించాలి



**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ లో ఓటర్ జాబితా మ్యాపింగ్ అవగాహన సదస్సును మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను నూతన ఓటర్ జాబితాలలో పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని, సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగగా పరిగణించాలని, నిర్దేశిత గడువు లోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. కుటుంబంలో ఉన్నవారిని వారి ఓటర్లు అదే పోలింగ్ లో పొందపర్చాలని, సంతాన వివరాలను సేకరించి సంతానం పేర్లు జాబితాలో ఉన్నట్లయితే వాటిని కూడా మ్యాపింగ్ చేయాలనీ తెలిపారు. ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలన్నారు. బిఎల్ వోలకు, ఎమ్మార్వోలకు, డిటిలకు, సూపర్ వైజర్లకు ఓటరు జాబితా పూర్తిగా తప్పులు లేకుండా సమర్థవంతంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య, డిప్యూటీ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సప్త శనివారం వ్రతం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సప్త శనివార వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక ప్రజలు, అభిషేకాలు చేపట్టారు. శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆలయ బీర్నంది నరసింహచారి మహిళలచే వ్రతం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్ కోట గంగాదర్, గాజడికే రాములు, విజయ్, పద్మ, ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడవల్లి నరసయ్య, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కృష్ణ చైతన్యకు సన్మానం



**కోరుట్ల, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య ను కోరుట్ల రెవెన్యూ సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛమిచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, గిర్దావార్లు, గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నాలుగు గుంటల స్థలం దానం

**.బీర్ పూర్ ప్రభాత వార్త.**

బీర్ పూర్ మండలంలో తుంగూరు గ్రామానికి చెందిన దన్నపునేని వసంత్ రావు అతని కొడుకు వికాస్ రావు వారు కలిసి తమ పుట్టి పెరిగిన గ్రామ సంక్షేమం కోసం నాలుగు గుంటల స్థలం వారి తల్లి సత్యమ్మ గారి జ్ఞాపకార్థంగా దానంగా అందజేస్తున్నట్టు తెలిపారు. పంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పాటు చేసే రోజున సభాముఖంగా చరవాణి ద్వారా ప్రజలకు తెలియచేసినట్టు తెలిపారు. ఈ స్థలంలో నుంచి రెండు గుంటల స్థలాన్ని మహిళా సంఘానికి, మిగిలిన రెండు గుంటల స్థలాన్ని గ్రామ ఆసుపత్రి అవసరాల కోసం వినియోగించుకోవడానికి కేటాయిస్తున్నామని తెలిపారు. వికాస్ రావు మాట్లాడుతూ తుంగూరు గ్రామం తమ జ్ఞాపకాలకు చిరునామా అని పుట్టి పెరిగిన గ్రామానికి ఎంతో సేవ చేయాలని కోరిక ఉందని గతంలోనూ గ్రామ అభివృద్ధి కోసం 6 గంటల భూమి కేటాయించగా అందు లో భవన నిర్మాణాలు చేశారు కానీ అధికారులు నాయకుల నిర్లక్ష్యం వలన వినియోగించు కోలేకపోయారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని , గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడం భగవంతుడు తమకు ఇచ్చిన అదృష్టమ న్నారు. సమస్యల్లో ఉన్న గ్రామానికి అడగగానే ఆపద్బాంధవుడిగా నాలుగు గుంటల స్థలం దానంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన గొప్ప మనసున్న వసంతరావు వికాస్‌రావు లను గ్రామ ప్రజలు అభినందనలతో ముంచేత్తారు.

## పియంశ్రీ పాఠశాలలో ఎక్స్‌పర్ట్ టాక్




**భీమారం, ప్రభాతవార్త :**

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో భీమారం మండలం వెంకట్రావుపేట పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఖిఎక్స్‌పర్ట్ టాక్ఖి కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ జియోఫిజిక్స్ శాస్త్రవేత్త గుండేటి సహదేవ్ హాజరై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యం, ప్రస్తుతం కర్ణాటకలో నదుల అనుసంధానం ప్రాజెక్టుపై విశేష పరిశోధనలు చేస్తున్న సహదేవ్, భూగర్భ జలాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భూమిలోకి వర్షపు నీటిని రీఛార్జ్ చేసే శాస్త్రీయ పద్ధతులు, ఆక్విఫర్ జలధారల పనితీరు, పర్యావరణ సమతుల్యతలో భూమి సంరక్షణ పాత్ర వంటి కీలక అంశాలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో విద్యార్థులు అడిగిన పలు ఆసక్తికరమైన ప్రశ్నలకు ఆయన ఓపికగా సమాధానాలిచ్చారు. భూ భౌతిక శాస్త్రంలో ఉన్న ఉన్నత అవకాశాలను, శాస్త్రవేత్తగా ఎదిగేందుకు కావాల్సిన కృషిని వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. అనంతరం జ్ఞానాన్ని పంచి ఇచ్చిన గుండేటి సహదేవ్‌ను పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తెలేటి రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యాభివృద్ధి కార్యక్రమం



**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ రాబోయే ఫిబ్రవరి నెలలో దేశవ్యాప్తంగా మూడవ తరగతి పిల్లలకు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సర్వే ఉంటుందని, దీని కొరకు విద్యార్థులను ఇప్పటినుండే సన్నద్ధం చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్స్ గోవర్ధన్ , రోజా రాణి సమావేశానికి హాజరైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పిల్లలకు అర్థమయ్యే రీతిలో గణితంలోని మెలుకువలను వివరించారు. ఆంగ్లంలో చిన్న చిన్న పదాలను ఉపయోగించి ఇంగ్లీషును ఏ విధంగా బోధించవచ్చుని, రిసోర్స్ పర్సన్లు డి. గోవర్ధన్, ఎం. రోజా రాణిలు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ చంద్రశేఖర్, మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం

ఆధునిక జిమ్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పోలీస్ విధులు సమర్థంగా నిర్వహించాలంటే శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యాయామశాల (జిమ్)ను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... పోలీస్ సిబ్బంది రోజువారీ విధుల్లో అనేక ఒత్తిళ్లు, దీర్ఘకాలిక డ్యూటీలు, రాత్రి పహారాలు, అత్యవసర పరిస్థితుల్లో పని చేయాల్సి ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో శారీరక ఫిట్‌నెస్ ఎంతో కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని స్పష్టం చేశారు. ఈ జిమ్‌లో ఆధునిక వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఖాళీ సమయాల్లో వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వ్యాయామాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా పోలీస్ విధుల్లో ఎంతో అవసరమని అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన ప్రాధాన్యాలలో ఒకటని, ఈ జిమ్ ద్వారా సిబ్బందిలో ఉత్సాహం పెరిగి, విధుల్లో మరింత సమర్థత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కష్టపడుతున్న పోలీస్ సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, రాములు ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, కిరణ్ కుమార్, వేణు, సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం

సన్మానిస్తున్న సెస్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ



**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ బీఆర్ఎస్ వార్డు సభ్యులను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగసస్వరూపరాణి, నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తమ పరిధిలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్డు సభ్యులు చెప్యాల శిరిష గణేష్, ఉప్పులూటి గణేష్లను పాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగంమహేష్, అల్లూరి గంగారెడ్డి, నాగులపల్లి రవి, గొల్లెం నర్సింగ్, ఎనుగు రాజు, మణిదీప్, నరేందర్, విజేయ్, నరేష్, రాజేష్, సాత్విక్, మల్లయ్యలతో పాటు బీఆర్ఎస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలి

టిఎన్జీవో జిల్లా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా టీఎన్జీవో జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. పెండింగ్ బిల్లులు నెలకు రూ.1500 కోట్ల చెల్లించాలని, కంట్రిబ్యూషన్ ఆధారిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను ప్రవేశ పెడతామని చెప్పిన ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు పెండింగ్‌లో ఉండడంతో పెన్షనర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నూతన పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించుటకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల సారథ్యంలో ఉద్యోగుల సమస్యలన్నీ ప్రభుత్వం ద్వారా పరిష్కార్యవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు ఎండి. మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు, ఉపాధ్యక్షులు రవిచంద్ర, రవీందర్, సంయుక్త కార్యదర్శులు రవి కుమార్, రాములు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, సునీత్ కుమార్, వెంకట పవన్, మమత, శ్రావణి, ఇంద్రజ, విజయలక్ష్మి, మెట్పల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి, ధర్మపురి అధ్యక్ష కార్యదర్శులు భువనేశ్వర్, ప్రమోద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

చందుర్తి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:





చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్, రంగోలి, వర్కింగ్ మోడల్ ప్రాజెక్ట్, క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జితేందర్, గణిత ఉపాధ్యాయులు బనాజీ, సాగర్, ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, గుండబోయిన శ్రీనివాస్, లక్ష్మణ్, పావని, మహేష్, ఈగ శ్రీనివాస్, మంద శ్రీనివాస్, కార్తీక్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హన్మాజీపేట పీహెచ్సీ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండల పరిధిలోని హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు మంగళవారం తమ డిమాండ్ల పరిష్కారం చాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. డిసెంబర్ నెలలో నిర్వహించే లెప్రసీ సర్వేకు సంబంధించి అదనపు పారితోషికంపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా లెప్రసీ సర్వేతో పాటు పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన బకాయిలు నేటికీ చెల్లించలేదని ఈ సంధర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు రూ. 18 వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సర్వేల విషయంలో ఆశాలు గందరగోళానికి గురవుతున్నారని, అదనపు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం తమను మోసం చేస్తోందని ఆరోపించారు. ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ప్రకటించాలని, పని భారం తగ్గించి ఆసుపత్రుల్లో ప్రత్యేక రెస్ట్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ధర్నాలో వేములవాడ పట్టణంతో పాటు రూరల్ , అర్బన్ ప్రాంతాలకు చెందిన 60 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## ఆదివారంపేట సర్పంచ్‌కు మంత్రి సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ ను మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన గ్రామపంచాయతీ లలో ఎన్నికైన సర్పంచ్ లను మంథని లోని శివసాయి గార్డెన్ లో సన్మాన కార్యక్రమం లో రామగిరి మండలం ఆదివారం పేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఇల్లందుల సంజీవ్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎలువాక కొమురయ్య, యాదవ సంఘం అధ్యక్షులు కొమ్ము రాజాకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## చందుర్తి లో ఆశా కార్యకర్తల నిరసన

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశా కార్యకర్తలు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రభుత్వం సర్వేల పేరిట ఆశా కార్యకర్తలను మోసం చేస్తుందని చందుర్తి మండల ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సిర్రం గాయత్రి అన్నారు. ప్రభుత్వం మళ్లీ లిప్రొసి సర్వే నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేస్తుందని, గతంలో చేసిన పోలియో, ఎన్ సిడి సర్వే డబ్బులు ఇప్పటికి చెల్లించలేదని ఆ డబ్బులు చెల్లించిన తర్వాతనే మళ్లీ సర్వేలు చేస్తామని హెచ్చరించారు, ఆశా కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని గత ప్రభుత్వాలు కూడా మోసం చేశాయని, ఈ ప్రభుత్వ కూడా ఆశా కార్యకర్తలను ఆదుకోవడం లేదన్నారు, ఇప్పటికైనా ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తలను ఆదుకోవాలని లేనిచో ఈనెల 27వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పొన్నం రేణుక , అరుణ, మమత, సుంకిపాక లక్ష్మి, తర్రె సుజాత ,గడ్డం జ్యోతి, మమత తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ హంసిణి, ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్‌లో మూవీ షో

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** వేములవాడ హంసిణి ధార్మిక లిటిల్



జీనియస్ స్కూల్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మూవీ షోను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు, సోమవారం మరియు మంగళవారం నిర్వహించారు. స్కూల్ క్యాంపస్‌లోని సెమినార్ హాల్‌లో అన్ని సౌకర్యాలతో మహావతార్ నరసింహ.. సినిమాను ప్రదర్శించారు. ఈ మూవీ షోను విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా తిలకించారు. సినిమా వీక్షణతో పిల్లలు మానసికంగా రిలాక్స్ అయ్యారని స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ తెలిపారు. పిల్లల కోసం ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా వారి మీద ఉన్న ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా చదువుపై మరింత శ్రద్ధ పెడతారని ఆయన అన్నారు. ప్రతిరోజూ పిల్లలకు అన్ని విషయాల్లో అవగాహన అందించాలనే తపనతో స్కూల్ యాజమాన్యం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రైతులు,గృహ అవసరాలకు సంబంధించిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ స్థాయి విద్యుత్ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా ఉన్న విద్యుత్ సమస్యలను అధికారులు తెలుసు కున్నారు. తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు, కొత్త విద్యుత్ కనెక్షన్లు,లైన్ల మరమ్మతులు వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. విద్యుత్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని అధికారు లను కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్య క్రమంలో డిఈ మధుసూదన్,ఏడీఈ భూమేశ్వర్,రవి,ఎంపిడిఓ సురేష్,ఏఈ లు, అధికారులు, గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# కేరళ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా మహా పడిపూజ

**స్వామివారికి పంచామృత అభిషేకాలు.**

**భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్ప స్వాములు.**



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి పటణం లోని అయ్యప్ప స్వామి అలయం లో కేరళ సాంప్రదాయ బద్ధంగా కేరళ మళయాళ తాంత్రి సంజివన్ నంబుద్రి గురుస్వామి కరకములచే 18 వ సారి మాలదారణ పుర్తి చేసుకున్న హన్మన్ నగర్ కు చెందిన కోమటి కొండాపూర్ గ్రామస్తులు ఎల్మి రాజేశ్వర్ మంగళవారం అలయం లో మహాపడి పుజ సందర్భంగా లో గణపతి , సుబ్రహ్మణ్యం, కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు, అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం,అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష వరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 వ సారి దిక్ష సందర్భంగా ముద్రవాడి (దర్మదడం), కొబ్బరి చెట్టును స్వికరించారు. అనతరం నంబుద్రి గురుస్వామి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో భగవత్ గిత ఉండలని, పిల్లలకు దర్మం గురించి నెర్పాలనీ సుచన చేశారు. పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. పుజ కార్యక్రమలలో మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్, అలయ కార్యనిర్వహహణ కమిటీ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, అలయకమిటి అధ్యక్షుడు దొమ్మటి ప్రవిణ్, అలయకమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్, బసెట్టి హరీష్ , బండరి మారుతి, అనతుల రమేష్, ఎలిగేటి రమేష్, చింత లవకుమార్, ద్యావరశెట్టి వెంకన్న అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రైతు దినోత్సవాన్ని పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయం ఆవరణలో ఘనంగా జరిపారు. మెట్ పల్లి మండలం లోని పరిసరాల గ్రామాలకు చెందిన రైతులు బద్దం రాజేందర్ రెడ్డి, బద్దం శంకర్ రెడ్డి, గోపిడి రాజిరెడ్డి, గంగారెడ్డి, రాజారపు జంగయ్య లను లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, బొమ్మెల శంకర్, ఇల్లెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు డి.ఏలు వెంటనే ప్రకటించాలి

**– టి.జి.యు.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు.**



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఐదు డి.ఏలు (కరువు భత్యాలు) ను కొత్త సంవత్సర కానుకగా వెంటనే ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టి.జి.యు.ఎస్) జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఏర్పాటైన ప్రభుత్వం, వారి హక్కుల విషయంలో ఇలా ఆలస్యం చేయడం సరికాదని అన్నారు. కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఐదు డి.ఏలు, పెండింగ్ బిల్లులు పూర్తిగా చెల్లించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నట్టల నివారణకు ప్రత్యేక వైద్యశిబిరాలు

**మండల పశువైద్యాధికారి మనీష.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మూగ జీవాలు గొర్రెలు,మేకల నట్టల నివారణకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని,పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి కొమ్మెర మనీషా పటేల్ అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకల్లో ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని మంగళవారం చౌలమద్ది సర్పంచ్ కనుక భారతి రాజం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ.. బాహ్య పరన్న జీవులు పిడుదులు, గోమార్లు, పేలు, మిన్నల్లులు ఇవి జీవాల చర్మాన్ని కుదుతూ,రక్తాన్ని పీలుస్తూ, జీవాలకు రక్త హీనత కలిగి జీవాలు నీరసించి పోతాయని పేర్కొన్నారు.దీంతో జీవాలకు వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి అనేక రోగాలకు కారణమవుతాయని,అంతర పరాన్న జీవుల విషయానికి వస్తే,పొట్ట జలగలు,కార్జపు జలగలు,రక్తపు జలగలు అనేవి ముఖ్యమైనవని తెలిపారు.అంతర పరాన్న జీవులు జీవాల శరీరం లోని ముఖ్య భాగాలలో,అవయవాలలో నివసిస్తాయని,వీటి వల్ల జీవాలలో ఎదుగుదల కుంటుపడుతుందని,తరచుగా ఏదో ఒక వ్యాధికి గురి అవుతూ ఉంటాయన్నారు.జీవాలు రోగాలను తట్టుకునే శక్తి తగ్గిపోయి,మేత సరిగా మేయలేవు,జీవాలు బరువు కోల్పోతాయి కాబట్టి మాంసం దిగుబడి తగ్గిపోయి పెంపకం దారులకు ఆర్థికంగా రావలసినంత ఆదాయం రాదని,కాబట్టి ప్రతి 3 నెలల పైబడిన గొర్రెలు మేకలకు నట్టల మందులు వేయించాలని రైతులకు అవగాహన కల్పిం చారు.ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రమాదేవి,పంచాయితీ కార్యదర్శి రవి నాయక్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్,మోహన్, ఉపసర్పంచ్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.



# సౌకర్యాలు కల్పించాలని అధికారులకు వినతి



**ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :** మండలంలోని బర్దిపూర్ గ్రామాన్ని రాబోవు గోదావరి పుష్కరాలలో ఎంపిక చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేసిన విజ్ఞప్తి మేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం మండల తహాశీల్దార్ వరప్రసాద్, ఎండోమెంట్ ఈఓ విక్రమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అక్కడ వసతులు కల్పించాలని మాజీ సర్పంచ్ సంగం సాగర్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

# నూతన పాలక వర్గానికి సన్మానం

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని చౌలమద్ది గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ మనీషా పటేల్ ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచా యితీ పాలక వర్గ మండలి సభ్యులకు,సర్పంచ్ కనుక భారతి, ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి లకు మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రత్యేక అధికారిగా గ్రామానికి సేవలు అందించిన డా. మనీషా పటేల్ కి గ్రామపంచాయితీ గ్రామ పాలక వర్గం సన్మానించారు.ఈకార్యక్రమంలో వార్డ్ సభ్యులు మెరుగు గాయత్రి,రాచర్ల చిన్నమల్లయ్య,వీర్ల సుజాత, నాగెల్లి గంగారాం,జంగం లక్ష్మి,కుంభం సాయమ్మ, రేగుంట రాజు, బత్తుల కొండయ్య, షేక్ మజీద్ సిబ్బంది రమణయ్య, రమాదేవి, ఖాజా,కార్యదర్శి రవి కారోబార్ రాములు, చిరంజన్, దిలీప్, మోహన్ గ్రామస్తులు గడ్డం మహేష్ రెడ్డి,అంజయ్య,గంగాధర్ , జీపీ సిబ్బంది నర్సయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వైద్యాధికారి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని జగిత్యాల జిల్లా వైద్యాధికారి ఆకుల శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రజల ఆరోగ్య సేవల అభివృద్ధిపై చర్చజరిపి,కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరికీ అమూల్యమైన సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి ని ఎమ్మెల్యే కోరారు.

# మెట్‌పల్లి మున్సిపల్‌లో విజిలెన్స్ తనిఖీలు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కార్యా లయంలో అన్ని విభాగాలకు చెందిన రికార్డులను తనిఖీలు చేశారు ప్రస్తుతం చేస్తున్న పనుల వివరాలను అడిగి నమోదు చేసుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలోని ప్రతి విభాగానికి చెందిన రికార్డులను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పై నారాయణ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ,విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటుగా జిల్లాలో అవగాహనా ర్యాలీలు నిర్వహిచడం జరిగిందని ఎస్పీ మహేష్ బి గితే అన్నారు 2025 సంవత్స రంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ జిల్లా షీ టీం విద్యసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమాల ద్వారా మహిళల్లో,విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం పూర్తి స్థాయిలో పోలీస్ సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలోగ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగింది అన్నారు

రౌడీ షీట్స్ జిల్లాలో తరుచు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మొత్తంగా 121రౌడీ షీట్లు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

గల్ఫ్ ఛీటింగ్ కేసులుగల్ఫ్ కు పంపిస్తానని మోసం చేసిన 38 కేసులు



నమోదు చేసి 28 మందిని అరెస్ట్ చేయడం , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి మొబైల్ నెంబర్ ను క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేసి గల్ఫ్ ఏజెంట్లను సంప్రదించే ముందు వారి సమాచారం కోసం ఇన్స్పెక్టర్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు .

షీ టీమ్‌రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు .

ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, వేములవాడ ఏ ఎస్పి రుత్విక్ సాయి, సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.




## డిసెంబర్ 29, 30 తేదీలలో గోవాకు ఆర్టీసీ ప్రత్యేక బస్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి మురుడేశ్వర్, గోకర్ణ, గోవా వంటి ప్రదేశాలకు రెండు ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేసినట్లు సిరిసిల్ల ఆర్టీసి డిపో మేనేజర్ ప్రకాశరావు ప్రకటనలో తెలిపారు. గోవా టూర్ ప్యాకేజీ ఈ నెల 30న మధ్యాహ్నం 12 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి 31 నాడు గోవాకు చేరుకుంటుందన్నారు. బస్సు తిరిగి జనవరి 2న బయలుదేరి జనవరి 3న సిరిసిల్లకు చేరుకుంటుందన్నారు . పెద్దలకు రూ .3600 పిల్లలకు రూ 2600 చార్జీలుగా నిర్ణయించినట్లు తెలిపారు . టిఫిన్,భోజనం ,వసతి మరియు దర్శనం టికెట్లు యాత్రికులే భరించాలన్నారు . ఆసక్తిగల ప్రయాణికులు వెంటనే టికెట్లు బుక్ చేసుకోవడానికి, మరిన్ని వివరాలకై సెల్ నెంబర్ 9063403778 ,9959225929 , 6304171291, 9154298576 లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు .మురుడేశ్వర్, గోకర్ణ, గోవా టూర్ కై ఈనెల 29న మధ్యాహ్నం 12 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి మురుడేశ్వర్, గోకర్ణ దేవాలయాల దర్శనం అనంతరం 31 నాడు గోవాకు చేరుకుంటుందని తెలిపారు . జనవరి 1న బయలుదేరి జనవరి 2 న సిరిసిల్లకు బస్సు చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ. 4000, పిల్లలకు 2800 చార్జీలుగా నిర్ణయించినట్లు తెలిపారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

సిరిసిల్లలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణం బీవై నగర్ లోని బేతెస్థా బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ. రెండు లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన చర్చీల్లో రంగులు, విద్యుత్ దీపాల



అలంకరణకు రూ.30 వేలు మంజూరు చేస్తుందని తెలిపారు. పండుగ నేపథ్యంలో ప్రేమ, సంతోషం పంచాలని పేర్కొన్నారు. అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పలు చర్చిల ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు గాలిపల్లి గ్రామములో మంగళవారం గొర్రెలకు నట్టల నివారణ మందు అందించారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో సర్పంచులు మామిడి రాజు,బద్దం శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా సర్పంచులు,వార్డు సభ్యులను సంబంధిత శాఖ అధికారులు గొల్ల,కుర్మ లు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు మూగు నాగరాజు శర్మ,శ్రీకాంత్ పశు వైద్యాధికారులు పూర్ణ చంద్రిక,ఇందిర గొల్ల,కుర్మ కాపరులు శంకర్, ఐలయ్య,దేవయ్య, నర్స య్య,బాలయ్య, పెద్ది బాలయ్య, కనుకయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు.!!ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై



శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షి ంచారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని రసమయి పరామర్శ

ఇల్లంతకుంట, ప్రభాతవా

మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కేశవేని రాజేశం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం పరామర్శించారు.రాజేశం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,నాయకులు కేవిఎన్ రెడ్డి,శ్రీనివాస్,ర్యాగటి రమేష్,ఎడ్ల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## వారం రోజుల్లో కూలి పెంచకుంటే ఉత్పత్తిని ఆపేసి సమ్మె చేస్తాం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , ఆసాములకు , వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులకు వారం రోజుల్లో కూలి పెంచకుంటే ఉత్పత్తి ఆపేసి సమ్మె చేస్తామని సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ అన్నారు.. కూలి ఒప్పందం గడువు ముగిసినందున కూలి పెంచాలని పలుమార్లు యజమానులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యజమానులు కూలీ పెంచకపోవడంతో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .. ఈ ధర్నా కార్యక్రమంలో



జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , నక్క దేవదాస్ , ఉడుత రవి , కుమ్మరి కుంట కిషన్ , దూస అశోక్ , సబ్బని చంద్రకాంత్ , బెజుగం సురేష్ , ఎలిగేటి శ్రీనివాస్ , కోడం రవి , స్వర్గం శేఖర్ , బింగి సంపత్ , గడ్డం రాజశేఖర్ , ఆడెపు మోహన్ , చంద్రకాంత్ , రవి , వెంకటేశ్వర్లు , సతీష్ , సత్యం , రమేష్ మరియు పవర్లూమ్ కార్మికులు , ఆసాములు , వార్పిన్ , వైపని , అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ విప్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల సత్యం తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మానకొండూరు మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ప్రభుత్వ విప్ ఆరెపల్లి మోహన్ మంగళవారం పరామర్శించారు.చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాడ సానుభూతిని తెలిపారు.కార్యక్రమం లో సింగిల్ విండో మాజీ చైర్మన్ భూంపెల్లి రాఘవ రెడ్డి పాల్గొన్నారు. .

## పక్కా కార్యాచరణతో మాదక ద్రవ్యాల నియంత్ర

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్!! సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సి న కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు.!!అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు . మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ!! శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు.!!డ్రంక్ , డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని అన్నారు .గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, అటవీ శాఖ అధికారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులపై కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఏది?

పప్పు దినుసులు, నూనె గింజలకు
క్వింటాల్‌కు వేయి బోనస్ అందించాలి
సేంద్రియ ఎరువుల తయారీ పై ఎకర 4వేల రాయితీ కల్పించాలి

-మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ ప్రభాతవార్త:

రసాయన ఎరువులు,మందు బస్తాల వినియోగం తగ్గించాలని కొరుత పెట్టి కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు రాయితీ అందించి ఎందుకు ప్రోత్సహించడం లేదని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివాజి రైతు గోనె రెడ్డి సంఘం 40 మంది రైతులను శాలువా, మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతన్న దేశానికి వెన్నెముక లాంటివారని పలు రకాల పరిశ్రమలకు ముడి సరుకులను అందిస్తున్నారన్నారు.వస్త్ర పరిశ్రమ మొదలుకొని మందుల పరిశ్రమల వరకు రైతుల భాగస్వామ్యాన్ని వర్ణించలేమన్నారు.ఎండ,వాన,చలి అని తేడా లేకుండా కష్టపడుతున్న కర్షకులను గుర్తించి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని అన్నారు.నాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందించి రైతులను ఆదుకున్నారని పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పప్పు దినుసులు,నూనె గింజలు పండించిన రైతులకు క్వింటాలకు 200 బోనస్ అందించిన మాదిరిగా పెరిగిన ధరలకు అనుగుణంగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు దినుసులు, నూనె గింజలు పండించిన రైతులకు క్వింటాలకు



రూ.1000 బోనస్ అందించాలన్నారు. నేడు రైతుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కోతుల బెడదని ఆరుతడి పప్పు దినుసుల పంటను ప్రోత్సహించాలంటే పంటకు నష్టాన్ని కలిగించే కోతుల పునరుత్పత్తి ఆపే ప్రయత్నం చేపడితే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రసాయన ఎరువులు తగ్గించాలన్న కేంద్ర ప్రభుత్వం సేంద్రియ ఎరువుల తయారీకి ఎకరాకు రూ.4 వేలు రాయితీని రైతులకు అందించి ప్రోత్సహించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు ఆన్లైన్ బుకింగ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాత పద్ధతిలోనే రైతులకు ఎరువులను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,శివాజి రైతు గోనె రెడ్డి సంఘం అధ్యక్షులు కుంబాల శ్రీనివాసరెడ్డి,ప్రధాన కార్యదర్శి జిల్లాల మల్లారెడ్డి,కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల రాజిరెడ్డి,జిల్లాల గంగారెడ్డి,దమ్మ గంగారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి,సభ్యులు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య,మచ్చ శేఖర్, కొయ్యడి మహిపాల్, దాసరి గంగాధర్, కొమ్ముల ఆది రెడ్డి, బొమ్మకంటి నవీన్,కుర్మ సుదర్శన్,జిల్లాల సూర్యం, రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగిన వారిని 4-5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకువస్తే బతికించవచ్చు

### మెడికవర్ నెఫ్రాలజిస్టు రాంచందర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త




పారాకుట్ (గడ్డిమందు) తాగిన వారిని 4-5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే వారిని బతికించే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణంలోని శివసాయి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎక్కువగా ఎండోసల్ఫాన్ మందు తీసుకునే వారని దానికి విరుగుడు ఉండడంతో దాదాపుగా అందరిని కాపాడగలిగామన్నారు. ఇటీవల ఆత్మహత్యలన్నీ గడ్డి మందుతోనే జరుగుతున్నాయన్నారు. విరుగుడు లేకపోవడం వల్ల చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కానీ గడ్డి మందు తాగిన వారిని 4 నుంచి 5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే.. ఏయే సమయంలో ఏ ట్రీట్మెంట్ ఇవ్వాలి, ఏ మందులు ఇవ్వాలనేది స్కరియైన సమయంలో ఇచ్చి ఐదారు దశల్లో చికిత్స అందిస్తూ బ్రతికించగలుగుతున్నామని తెలిపారు. ఇదే 5-6 సంవత్సరాల క్రితం గడ్డి మందు తాగితే 100 శాతం చనిపోయే పరిస్థితి నుంచి 25 శాతం బతికించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు. ఇప్పటి వరకు మెడికవర్‌లో గడ్డి మందు తాగిన 200 మంది పేషెంట్లను ట్రీట్ చేసి 52 మంది దాకా బతికించ గలిగామని వెల్లడించారు. స్పెషల్ ఫిల్టర్లు, అధునాతన చికిత్స సహాయంతో ఇది సాధ్యపడుతుందన్నారు. గడ్డిమందు తాగిన పేషెంట్‌ను తరలించేటప్పుడు ఆక్సిజన్‌ను పెట్టకూడదని తెలిపారు. ఆక్సిజన్‌తో లంగ్స్‌లోకి వెళ్లే ప్రమాదముందన్నారు. ఇక స్టోన్‌బెల్ట్‌గా పేరున్న జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి ప్రాంతాల్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా వస్తాయన్నారు. ముఖ్యంగా షుగర్, బీపీ ఉన్న వాళ్లు స్టోన్స్‌ని సరిగా పట్టించుకోకపోవడం, కొంతమంది మామూలు నడుం నొప్పిగా భావించి పేయిన్ కిల్లర్స్ వాడడం అలవాటుగా మారిందని తెలిపారు. దీంతో కిడ్నీలు ఎక్కువగా డ్యామేజ్ అవుతున్నాయన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో యూరాలజిస్టు డాక్టర్ రవిశంకర్, క్రిటికల్‌కేర్ నిపుణురాలు డాక్టర్ పల్లవి, జనరల్ ఫిజీషియన్ వేణుబాబు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## కన్నకూతుర్ల నిరాదరణ...ఆర్డీవోకు ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ముగ్గురు కన్న కూతుర్లు పోషించడం లేదని,పైగా ఆస్తులు తమ పేరిట చేయాలని ముగ్గురు కూతుర్లు వృద్ధులమైన తనను,పక్షవాతంతో బాద పడుతున్న తండ్రిని వేధింపులకు గురిచేస్తు న్నారని జగిత్యాల పట్టణంకు చెందిన గుండ మల్లీశ్వరి (66)ఆర్డీవో కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసింది. మంగళవారం ఆర్డీవో కార్యాలయం ఆవరణలో విలేకరులకు తన గోడు వినిపించింది. జగిత్యాల పట్టణ మిషన్ కంపౌండ్ ప్రాంతానికి చెందిన గుండ మల్లీశ్వరి ,బోల్ల శంకర్ దంపతులకు 4గురు కూతుర్లు ఉండగా పెద్ద కూతురు మాత్రమే తమ బాగోగులు చూసుకుంటున్నదని,మిగితా ముగ్గురు కూతుర్లు,అల్లుళ్లు తమ సంరక్షణ చూడక పోగా ,పక్షవాతంతో తీవ్ర అనారోగ్యంతో ఉన్న తండ్రిని,తల్లి నైన తనను తమ పేరిట ఉన్న ఆస్తులను వారి పేరిట చేయాలని వేధింపులకు గురిచేస్తున్నారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఆ వృద్ధురాలు చేసిన ఫిర్యాదు మేరకు వయో వృద్దుల సంరక్షణ,పోషణ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో ఏ.ఓ.రవి



కాంత్ తెలిపారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను విస్మరిస్తే వారి పిల్లలకు 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలుందన్నారు. వృద్ధురాలి వెంట సీనియర్ సిటీజేన్స్ కాన్సిలియేషన్ ప్రతినిధులు పి.సి.హన్మంతర రెడ్డి,వి.ప్రకాష్ రావు,నాయిని సంజీవ రావు,తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

### గోండు గూడెం గ్రామ పంచాయితీ
## పాలకవర్గాన్ని సన్మానించిన ఎస్టీ హాస్టల్ సిబ్బంది

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ గొండుగూడెం పాలకవర్గాన్ని గ్రామానికి చెందిన ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఏకగ్రీవంగా ఏర్పడిన ఏకైక గ్రామపంచాయతీ గొండుగూడెం అని అభినందనలతో ముంచేత్తరు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గం పాలనలో కొత్తదనం చూపించి గ్రామంలో తమ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులతో ముందుకు వెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సభ్యులు సర్పంచ్ పురుక దీపకల్పన, రామ చంద్రం,పేంద్రం సీతారాం ఉపసర్పంచ్ , వార్డు మెంబర్లు మాధవి శ్యామల, పెంద్రం రాకేష్, పెంద్రం సింధు, చక్రం సత్తావ, చాకటి మణిరత్నం లు మరియు హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### పొలాసలో గొర్రెలకు మేకలకు
## నట్టల మందు పంపిణీ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 31 వరకు జరుగుతున్నటువంటి ఉచిత గొర్రెల మేకల నట్టల నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల గ్రామీణ మండలం పొలాస గ్రామంలో మంగళవారం 1442 గొర్రెలకు 142 మేకలకు నట్టల మందులు ఇవ్వడం జరిగింది.రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గొర్రెల మేకల యందు నట్టలు కాకుండా ఎప్పటికప్పుడు నివారణకు చర్యలు తీసుకోవాలని గొల్ల కురుమ యాదవ రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మిల్కూర్ శంకరయ్య ఉపసర్పంచ్ తిరుపతి సంఘం హాజరయ్యారు కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ అనిత గోపు బక్కన్న రాజయ్య గొల్ల కురుమ యాదవ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామానికి చెందిన మహంకాళి రాజేష్ ,పొడేటి బూదవ్వ మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట నాయకులు బాల ముకుందం చిర్ర నరేష్ కట్ట రాజేందర్ జైరాం సురేష్ లోకేష్ తదితరులు ఉన్నారు.



## టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన సీపీ

### ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు....

### మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక వసతులు ..

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో ఆధునీకరించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ భవనాన్ని సీపీ గౌష్ ఆలం మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతనంగా తీర్చిదిద్దిన విభాగాలను పరిశీలించారు.గతంలో ఈ భవన పై అంతస్తులో ఉన్న సీసీఎస్ పోలీస్ స్టేషన్‌ను రూరల్ ఏసీపీ కార్యాలయ ఆవరణలోకి మార్చారు. దీంతో మొత్తం భవనాన్ని టూ టౌన్ పోలీస్ స్టేషన్ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేశారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పెరగడం, ముఖ్యంగా మహిళా పోలీసుల సంఖ్య పెరగడంతో వారి కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గది , ఇతర మౌలిక వసతులను కల్పించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు , సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంగా ప్రజలకు సేవలందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక హంగులతో సిద్ధమైన ఈ పోలీసు స్టేషన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందని, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మహిళా సిబ్బంది సౌకర్యార్థం ప్రత్యేక బారక్‌ను నిర్మించడం సంతోషకరం" అని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ సృజన్ రెడ్డితో పాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ అధికారులు,





## శభాష్... పోలీస్

### రెండు రోజులుగా రోడ్డు మీదనే నిలిచిన లారీ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

లోడుతో నిండి ఉన్న అతి పెద్ద పంజాబ్ లారీ కరీంనగర్ నుండి వస్తూ మార్గమధ్యమైన చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరు లోని బస్టాండ్ సమీపం ప్రమాధాకర క్రాసింగ్ చేరుకోగానే హఠాత్తుగా ఆగిపోయింది. లారీ డ్రైవర్ దిగి చూసుకునేసరికి లారీ రెండు టైర్లు పంక్చర్ అయి పోయి ఉన్నవి. డ్రైవర్ తన లారీ యజమానికి సమాచారం అందించినా అతను రెస్పాండ్ కాకపోవడం తో రోడ్డు మీదనే సోమవారం ఉదయం నుండి మంగళవారం సాయంత్రం వరకు నిలిచి ఉండటం ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడటం తో సకాలంలో స్పందించిన ఏఎస్సై వీర తిరుపతి తన సిబ్బంది తో సహా వచ్చి సదరు లారీ యజమాని తో మాట్లాడి దగ్గరుండి వారిచే లారీ రెండు టైర్లను ఇప్పించి బాగుచేయాటానికి కొత్తపల్లి కి ఆటోలో పంపించి సమస్య కు త్వరగా పరిష్కారం చూపి లారీ మారామ్మత్తు చేసి పంపించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. దీంతో గ్రామస్థులు, వాహన దారులు ఉపిరి పీల్చుకున్నారు. సకాలంలో స్పందించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య ఉన్నదనే సమాచారం మేరకు తాము రావడం జరిగిందని ఏఎస్సై తిరుపతి అంటున్నారు.



## గ్రామాభివృద్ధికి బీజేపీ తప్పకుండా సహకరిస్తుంది....

### తిమ్మాపూర్ బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి.

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

గ్రామాల అభివృద్ధి కి సంబందించి బీజేపీ తప్పకుండా సహకరిస్తుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు.మోదీ గిఫ్ట్ పేరిట 10 వ తరగతి విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉచితంగా అందిస్తున్న సైకిల్ లను మంగళవారం మొగిలిపాలెం విద్యార్థులకు అందించారు.స్థానిక జడ్పి పాఠశాల హెచ్ఎం నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 15 మంది విద్యార్థులకు సైకిల్ లను అందించారు. అంతకుముందు బస్టాండ్ చౌరస్తా లో గ్రామస్తులంతా కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించి పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉన్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ లకు పంపిస్తున్నదని పేర్కొన్నారు.మొగిలిపాలెం అభివృద్ధి కి బీజేపీ తప్పకుండా సహకరిస్తుందని, ప్రజలు ఆదరించాలని పేర్కొన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం వల్ల ఆనాటి పోరాట యోధుల త్యాగాలు నేటి తరానికి తెలుస్తున్నాయని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సంబందించి కేంద్ర మంత్రి సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని,ఉచిత సైకిల్ ల పంపిణి కార్యక్రమం భవిష్యత్ కూడా జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాట్ల తిరుపతి ఉప సర్పంచ్ మేకల అనిల్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పాశం రాఘవ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షుడు ఎల్కపెల్లి స్వామి,బూత్ కమిటీ అధ్యక్షులు వరుకోలు రాజయ్య,సాయిల్ల అరవింద్,సీనియర్ నాయకులు పాశం వీర రాఘవరెడ్డి,గర్రెపెల్లి యాదగిరి,జవ్వాజీ శ్రీనివాస్, పాడె అనిల్,మండల నాయకులు బుర్ర శ్రీనివాస్, రేగూరి సుగుణాకర్, బుడిగె మహేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శాంతి, సమానత్వాన్ని నెలకొల్పుదాం

### గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్,ప్రభాతవార్త :

సమాజంలో శాంతిని, సర్వమానవ సమానత్వాన్ని నెలకొల్పేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్సార్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, ప్రేమ, దయ, కరుణ అందించిన క్రీస్తు మార్గం అనుసరణీయమైనదన్నారు. క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ క్రైస్తవ సోదరులు సమాజ సేవకు పునరంకితం కావాలని ఆయన కోరారు. ఇప్పటికే క్రైస్తవ సంఘాలు సమాజసేవలో కీలకంగా వ్యవహరిస్తాయని ఆయన కొనియాడారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులను నెలకొల్పి ప్రజలకు మెరుగైన సేవలందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్రైస్తవ మతపెద్దలు, పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ వేడుకల్లో తహసీల్దార్లు సురేఖ(శంకరపట్నం),కర్ర శ్రీనివాస్ రెడ్డి (తిమ్మాపూర్), కనకయ్య(గన్నేరువరం), మానకొండూర్ ఉప తహసీల్దార్ సమ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, వెల్ది,మద్దికుంట,బంజేరుపల్లి,చెంజర్ల, ఈదులగట్టెపల్లి గ్రామాల సర్పంచులు పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్, తోట లతశ్రీనివాస్, గొల్లెన కనకవ్వకొమురయ్య,మీస సత్యనారాయణ, కనకం సంపత్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,మామిడి అనిల్ కుమార్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి,జీడీ శ్యాంసుందర్, వరహాల చారి,మడుపు ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, కనకం అశోక్,బక్కారెడ్డి,నాగిశెట్టి రాజయ్య, మానకొండూరు నియోజకవర్గం పాస్టర్ల అధ్యక్షులు జయరాజు, కార్యదర్శి మోజెస్, కుమార్, రూఫస్, సామ్యూల్. తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి..

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త :

గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం నిజాయతీగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కొలువుదీరిన కొత్త పాలకవర్గం ప్రజల అవసరాలు తీర్చడంలో ముందుండాలన్నారు. నిజాయతీగూడెం గ్రామంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు నిధుల కేటాయించానని, ఇక ముందు కూడా నిధులిస్తానన్నారు.అంతే కాకుండా మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా గ్రామ సర్పంచ్ గా బోళ్ల సరితమురళీధర్, ఉప సర్పంచ్ గా ఆడెపు శ్రీలత, వార్డు సభ్యులుగా ఎడ్ల లక్ష్మారెడ్డి, కండెసారి ప్రసాద్, గుర్రం స్వప్న, బొలవేణి స్రవంతి, గడ్డి అయిలయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీవో సతీష్ రావు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. అనంతరం నూతన పాలకవర్గానికి సన్మానం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పెద్దూరుపల్లి,మద్దికుంట సర్పంచులు హరీష్, బుర్ర శీధర్ గౌడ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, పార్టీ నాయకులు సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి, కానిగంటి మల్లికార్జున్, కోండ్ర సురేష్, బి.ఓదెలు, పర్షరాములు,పంచాయతీ కార్యదర్శి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిళ్ల పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త :

దేప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మానకొండూరు మండలం పచ్చునూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 29 మంది విద్యార్థులకు సైకిళ్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పారునంది కిషన్, ఎంఈఓ మధుసూదనాచారి హాజరై మాట్లాడుతూ మోడీ గిఫ్ట్ కానుక కేంద్ర మంత్రి బండి సంజయ్ పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం ఆనందదాయకమన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినిగం చేసుకుంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు కందిరాజిరెడ్డి,ఉప సర్పంచ్ ముడగాని అనిల్, వార్డు సభ్యులు పిట్టల సుశీల, పిట్టల మల్లేష్, కాలువల రవి, కంది పవిత్ర,నాయకులు సిరిసిల్ల చంద్రయ్య, జిల్లెల్ల మల్లేష్,కూరాకుల రాజు,బాలగోని శ్రీను, పిన్నింటి రాజేందర్రెడ్డి,కోమల మహేష్, ఆరెపల్లి క్రాంతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఘనంగా పివి వర్ధంతి వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పివి మార్గ్ లో గల పివి 21వ వర్ధంతి వేడుకలు పివి సాహిత్య పీఠం, పివి సేవా సమితి, అలయన్స్ క్లబ్, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పివి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పివి తన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని



అప్పుల బారి నుండి కాపాడాలని, ఇంతే కాకుండా ప్రపంచ దేశాల్లో భారతదేశానికు గుర్తింపు తెచ్చారని అన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలతో దేశంలో అనేక పెట్టుబడులు వచ్చాయని, తద్వారా భారతదేశం ఆర్థికంగా పురోభివృద్ధి చెందిందన్నారు. పరిపాలనలో ఆయన మార్గాలు నేటి తరం అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, పివి సాహిత్య పీఠం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు గోపాల్ రావు, అలయన్స్ క్లబ్ కార్యదర్శి బత్తుల మనోజ్ కుమార్, పివి సేవా సమితి అధ్యక్షులు తూముల వెంకటరెడ్డి, నాయకులు చందుపట్ల జనార్దన్, తులసి లక్ష్మణ మూర్తి, ఎండి. ఖాలీద్ హుస్సేన్, భీమోజు సదానందం, ఉప్పు శ్రీనివాస్, వేల్పుల ప్రభాకర్, కొండ గణేష్, జలీల్, రావుల తిరుపతి రెడ్డి, కూడా ఇంద్రకరణ్, పందిళ్ల విజయేందర్ శర్మ, మాగంటి శ్రీధర్, మహాదేవ్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, సాగి వీర భద్రరావు, వెంకట రాజం, ఇందుర్తి నరేష్, వేణుమాధవ్, శ్రీనివాస్, రాజన్న, ఐవి. రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పి.డి.ఎస్.యు పోరాటం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
శాస్త్ర విద్య సాధనకై, విద్యార్థుల హక్కులకై, విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు చేస్తున్నామని పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ అన్నారు. జనవరి 5,6,7 తేదిలలో వరంగల్ లో జరిగే పి.డి.ఎస్.యు రాష్ట్ర 23వ మహాసభల పోస్టర్ ను మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా ప్రధాన



కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను మూసి వేసే పరిస్థితికి తీసుకువస్తుందని అన్నారు. వరంగల్ లో జరిగే మహాసభలలో విద్యారంగంపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంగడి దేవేందర్, సహాయ కార్యదర్శి భూసారపు దిలీప్, జిల్లా కోశాధికారి కొయ్యడ రాకేష్, జిల్లా నాయకులు సాయికృష్ణ, కౌశిక్, మణితేజ, అరుణ్, సందీప్ పాల్గొన్నారు.

## కలుషిత ఆహారం తిని పసి బాబుకు అస్వస్థత

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
హుజూరాబాద్ పట్టణానికి చెందిన పంపరి శ్రీనివాస్ - రమ్యకృష్ణ ల 14 నెలల పసి బాబు కలుషితహారం తిని అస్వస్థతకు గురయ్యాడు. పసిబాబు తల్లిదండ్రుల కథనం ప్రకారం.... జమ్మికుంట రోడ్ లోని పల్లవి కిరాణంలో బ్రెడ్ కొనుగోలు చేశారని, దానిని బాబుకు తినిపించగా అతనికి వాంతులు అయ్యాయని, వైద్యులకు తెలుపగా ఫుడ్ పాయిజన్ అయిందని తెలిపారని అన్నారు. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఆహార వస్తువులను విక్రయిస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కార్మిక శాఖ అధికారుల అవినీతిని అరికట్టాలి

### -- సిఐటియు డిమాండ్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:
కార్మికుల ప్రయోజనాలు కాపాడాల్సిన కార్మిక శాఖ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని, వాటిని అరికట్టాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. మంగళవారం హుజూరాబాద్ లో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కమిటీ సమావేశం కదిరే రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు




అడ్వైజర్ కమిటీ ద్వారా నిధులను మంజూరు చేయాలని, సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించాలని అన్నారు. సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, రెన్యువల్ కానీ 13 లక్షల వెల్ఫేర్ బోర్డు కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని, పెండింగ్ క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలని అన్నారు. జిల్లాల్లో లేబర్ ఆఫీసులో బ్రోకర్లు, ఏజెంట్లను పెట్టుకొని పని చేస్తున్న ఆఫీసర్లను సస్పెండ్ చేయాలని, లేబరు కార్డ్స్ నమోదు, రెన్యువల్, క్లెయిమ్స్ నమోదులో అధిక ఫీజు వసూళ్లు చేస్తున్న మీ సేవ కేంద్రాలను సీజ్ చేయాలని కోరారు. హుజూరాబాద్ సహాయ కార్మిక శాఖ అధికారిని విధులకు సమయానికి హాజరు కావటం లేదని, ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాజకుమారి, పొన్నం రామ్మూర్తి, ఇమ్మడి చక్రపాణి, సహాయ కార్యదర్శి రేణుకుంట్ల సారయ్య, విజ్జగిరి సుధాకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు..

### ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:
రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని ఖిఅస్త్రఖి హాలు నందు (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్) కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు. ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు:యూపీఐ సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యుపిఐ పిన్ భద్రత గురించి వివరించారు. అసలు నోట్లకు, నకిలీ నోట్లకు మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు. డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా పొందాలనే విషయాలను వివరించారు. నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన








## పచ్చని ప్రకృతితోనే ఆరోగ్యకరమైన సమాజం

### -- కమిషనర్ సమ్మయ్య

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
పచ్చని ప్రకృతితోనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ శివారులోని వరంగల్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్




విద్యార్థుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, ఇంతే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. మొక్కల పరిరక్షణ వల్ల పర్యావరణం బాగుపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ ఆంజనేయరావు మాట్లాడుతూ... హరితహారం ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా ఉండాలన్నారు. మొక్కల వల్ల మానవ జీవితానికి ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె. సుగుణ, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, అధ్యాపకులు మురళీమోహన్, విజేందర్ రెడ్డి, తులసీదాస్, రామరాజు, రాజేందర్, వనమాల, రేణుక, రాజమణి, రజిత, రజిని, పలువురు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలని కోరుతూ ఆశ వర్కర్ల ఆందోళన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
తమకు కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ హుజూరాబాద్ మండలం చెల్పూర్ పిహెచ్సీ ఎదుట ఆశా కార్యకర్తలు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల సంఘం నాయకురాలు లత, ఉమా దేవిలు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన పాత బకాయిలను నేటికి చెల్లించలేదని అన్నారు. తమ వేతనాలు 18 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. పల్స్ పోలియో ఎన్నికల విధుల నిర్వహణ డబ్బులు నేటికి ప్రభుత్వం తమకు చెల్లించలేదని అన్నారు. తక్కువ వేతనంతో ఆశా కార్యకర్తలకు బకాయిలు ఉంచడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వం తమకు కనీస వేతనాలు ఇవ్వకపోవడంతో కష్టాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని, అయినప్పటికీ ప్రభుత్వం తమ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించడం సరికాదన్నారు. ఇప్పటికైనా తమకు కనీస వేతనాలను, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముందస్తు క్రిస్మస్ విందుతో ఐక్యత సందేశం

## క్రైస్తవ సమాజానికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

### అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

గోదావరిఖని,ప్రభాత వార్త:



రామగుండం నియోజకవర్గంలో ముందస్తు క్రిస్మస్ విందు కార్యక్రమం సామాజిక ఐక్యతకు వేదికగా నిలిచింది. గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ ఆర్కే గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని పట్టణంలోని క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రామగుండంలో అన్ని సౌకర్యాలతో కూడిన క్రిస్టియన్ భవన్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న సుమారు 28 గుర్తింపు పొందిన ప్రార్థనా



మందిరాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానుకగా ఒక్కో ప్రార్థనా మందిరానికి రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటుకాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. మైనారిటీ సమాజ అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రెండేళ్లలో కనిపించే అభివృద్ధిగత రెండేళ్లలో ఊహించని స్థాయిలో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లామని, ఇది అందరి సహకారంతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులోనూ ప్రాంత అభివృద్ధికి ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ ముందస్తు క్రిస్మస్ విందు కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో వన్ డే కిసాన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులచే వన్ డే కిసాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



భాగంగా, రైతులు మట్టిలోంచి పంటను ఎలా తీస్తారో విద్యార్థులకు అనుభవపూర్వకంగా తెలియజేయడానికి కనగర్తి గ్రామంలోని కలవేనా బాపయ్య రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. అక్కడ విద్యార్థులు వరి నాట్లు ఎలా వేస్తారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. అక్కడ ఉన్న రైతులను ప్రశ్నిస్తూ వ్యవసాయ పనులు ఏ విధంగా సాగుతాయి, నాట్లు వేసే సరైన సమయం ఏమిటి, నారు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు ఉన్న వివిధ దశలు, ఆ దశల్లో ఎదురయ్యే కష్టాలు వంటి అనేక విషయాలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి రైతులను శాలువాలతో సత్కరించి, వారిచే కేక్ కట్ చేయించారు. అనంతరం జై జవాన్ జైకిసాన్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వ్యవసాయ క్షేత్రంలో నాట్లు వేసిన తర్వాత విద్యార్థులు అక్కడే కూర్చొని భోజనం చేశారు. విద్యార్థులు రైతులు పడుతున్న కష్టాలను తమ మాటల్లో వ్యక్తపరుస్తూ, రైతులను గౌరవించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా, కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలాగే అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్జీ-I ఏరియాలో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాత వార్త:



సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2025ను ఆర్జీ-1 ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు ముఖ్య అతిథులుగా పాల్గొని సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ప్రభావిత ప్రాంత ప్రజలు, వారి కుటుంబ సభ్యులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్పత్తి-ఉత్పాదకత పెంపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి, ప్రమాదాలు లేని సింగరేణిగా సంస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థల్లో సింగరేణి అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్న జియం, ఉత్పత్తిలో ఆర్జీ-1 ఏరియా తొలి స్థానంలో నిలవడానికి ఉద్యోగుల సమిష్టి కృషే కారణమన్నారు. భవిష్యత్తులోనూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రక్షణ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే నీటి శుద్ధి కోసం 17 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మిస్తున్న ఎస్టీపీ పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. బొగ్గు రంగంతో పాటు థర్మల్ పవర్, సోలార్ ప్రాజెక్టులు, కీలక ఖనిజాల వంటి ఇతర రంగాల్లోనూ నూతన అవిష్కరణలతో సింగరేణి అడుగులు వేయనుందని జియం స్పష్టం చేశారు. వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ గృహాల ఎంపిక, వెల్ బేబీ షోలో ఎంపికైన వారికి, వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. పాఠశాల విద్యార్థులు, సేవా సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జియం క్వాలిటీ ఆర్జీ రీజియన్ సుజాయి ముజుందార్, అధికారుల సంఘం అధ్యక్షుడు బి. మల్లేష్, ఎస్ఓ టు జియం చంద్రశేఖర్, ఎసిఎంవో డా. అంబిక, ఏజీఎం రాంమోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు, మేనేజర్లు, సేవా-లేడీస్ క్లబ్ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూషకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష ను జూలపల్లి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు ఆశించి గ్రామానికి మరింత సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒల్లాజీ స్వామి, వైష్ణవి, రవి, ముత్యాల కొంరయ్య, శ్రీని వాస్, చంద్ర మోహన్, వేణు, శంకర్ పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## క్లిష్టతరంగా మారిన ఆపరేషన్ విజయవంతం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని వెన్నెంపల్లి గ్రామానికి చెందిన 29 సంవత్సరాల ఒక మహిళలకు గత కొంతకాలంగా కడుపులో కుడి వైపు తీవ్రమైన నొప్పితో గ్లాడ్ బ్లాడర్‌లో 14 ఎంఎం స్టోన్‌తో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యింది. ఇది వరకు ఆమెకు 4 పెద్ద ఆపరేషన్లు జరిగాయి. దీంతో ఈసారి ఆపరేషన్ క్లిష్ట తరంగా మారింది. సదరు పేషెంట్‌కి మంగళవారం అన్ని జాగ్రత్తలు తీసుకొని లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీలో వైద్యులు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవానీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్ అభినందించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

## గొర్రెలకు నట్టల మందుల పంపిణీ

శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని జాఫర్ ఖాన్ పేట్ గ్రామంలో సర్పంచ్ యాదగిరి జోత్స్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మేకలు, గొర్రెలు పెంచే వారికి నటల నివారణ మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సబ్సిడీపై ప్రభుత్వం అందజేసే మందులను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు . గ్రామంలో పశు సంబంధిత సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉప సర్పంచ్ శ్రావణి శ్రావణ్ కుమార్ శ్రీకాంత్ శ్రీనివాస్ అజయ్ జె వివో పాషా వంశీలు ఉన్నారు.

## వేడుకలను బహిష్కరించి ఎఐటియుసి నిరసన

రామగిరి, ప్రభాతవార్త:

సింగరేణి ఆవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించకుండా తూతూ మంత్రంగా చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం ఎఐటియుసి ఈ వేడుకలను బహిష్కరిస్తూ నిరసనకు దిగింది. ఆర్జీ 3 ఏరియాలోని ఎఎల్‌పి, ఓసిపిలలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్ మాట్లాడుతూ అన్ని సంఘాలను కలుపుకొని వేడుకలను బహిష్కరించాలని సూచించిన కానీ ప్రాతినిధ్యం సంఘం నాయకులు యజమాన్యానికి తొత్తుగా వ్యవహరించారని అన్నారు. ఈ నిరసనల్లో బండారి క్రాంతి, ఎంఆర్‌సి రెడ్డి, డిటి రావు, గంగాధర్, సురేష్, పోశం, ఎన్.రమేష్ తదితరులున్నారు.



# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**చొప్పదండి ప్రభాతవార్త,**

పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల లో స్పోర్ట్స్ డ్రెస్ ల ను పంపిణీ చేశారు 250 మంది విద్యార్థులకు లక్ష రూపాయల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ చేయడం జరిగినదని ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ శిష్యులు శిల్పి రెడ్డి సృజంతి అనిత వినయ్ ల సహకారంతో విద్యార్థులకు లక్ష రూపాయల విలువ గల స్పోర్ట్స్ డ్రస్సులను జిల్లా ఏఎమ్ఓ అధికారి కే అశోక్ రెడ్డి మండల విద్యాధికారి పి మోహన్ సెక్టోరియల్ అధికారిఎం శ్రీనివాస్ ఎం శ్రీనివాస్, స్టాటికల్ ఆఫీసర్ బి రాజేందర్ పంపిణీ చేశారు. జిల్లా అకాడమిక్ అధికారి కే అశోక్ రెడ్డి మాట్లాడుతూ సాయం చేసిన వారికి మీరు చదువులో ఉన్నత స్థాయికి వచ్చి నప్పుడే వారికి ఆనందం ఉంటుందని దాతలు అందజేసే సౌకర్యాలను మీరు వినియోగించుకొని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి పి మోహన్ మాట్లాడుతూ మండలంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి అన్ని రంగాలలో ముందంజలో ఉందని తెలిపారు. సెక్టోరియల్ అధికారి ఎం శ్రీనివాస మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చొప్పదండి బాలురు లో విద్యార్థులు దాతల నుండి పొందే సౌకర్యాలను వినియోగించుకొని క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ఎండీ జలీల్ మాట్లాడుతూ తన శిష్యులు సృజంతి, శిల్పి రెడ్డి వినయ్ అనిత ఉన్నత స్థాయి లో విద్యను అభ్యసించి ఉద్యోగాలు సంపాదించి తిరిగి మళ్లీ మా పాఠశాల విద్యార్థులకు సాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కే కృష్ణ ఆర్మకొండ ఫిజికల్ డైరెక్టర్ ఎం చంద్రశేఖర్ ఉపాధ్యాయులు వీరేందర్, షరీఫ్, కుమార్, పుష్పలత సుధారాణి, శారద, శ్రీలత, అరుణశ్రీ, చంద్రశేఖర్, సుమ, విద్యార్థులు పాల్గొన్నారు




## అనిల్ కుమార్ కు ఘనంగా సన్మానం



**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్నకొండ గ్రామ ఉప సర్పంచ్ జక్కుల అనిల్ కుమార్ ను చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, మండలంలోని పలు గ్రామాల ఉప సర్పంచులు ఘనంగా సన్మానించారు. అనంతరం జక్కుల అనిల్ మాట్లాడుతూ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మండలంలోని ఉప సర్పంచ్ ల అన్ని సమస్యలను పరిష్కరిస్తూ చొప్పదండి శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం సత్యం సూచనలతో గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబయ్యపల్లె ఉప సర్పంచ్ కొత్తపల్లి నవీన్ కుమార్, వెదురుగట్ట ఉప సర్పంచ్ మారం సమత శ్రీనివాస్, మంగళపల్లి ఉప సర్పంచ్ ఎవన్ రెడ్డి, చిట్యాలపల్లి ఉప సర్పంచ్ సాయికిరణ్, గుమ్లాపూర్ ఉప సర్పంచ్ రమణారెడ్డి, చాకుంట ఉప సర్పంచ్ ఎముండ్ల చంద్ర శేఖర్, కొలిమికుంట ఉప సర్పంచ్ పంజాల లక్ష్మణ్, రాగంపేట ఉప సర్పంచ్ కళ్లెం రవీందర్ రెడ్డి, భూపాలపట్నం ఉప సర్పంచ్ మునిగాల నరేష్, పెద్ద కుర్మపల్లె ఉప సర్పంచ్ కుకట్ల జలజ రాజేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మీ డబ్బు మీ హక్కును అర్హులైన వారందరూ సద్విని యోగం చేసుకోవాలి"

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గడచిన కొన్ని సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు.. మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే నినాదంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స మీప




ప్రజలకు తెలియజేయాలని సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. సంబంధిత బ్యాంకు శాఖలను, భీమా సంస్థలు, మ్యూచువల్ ఫండ్ సంస్థలు, స్టాక్ బ్రోకరేజ్ సంస్థలు ఆన్లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలకు సంబంధించిన గుర్తింపు కార్డులు, ధృవీకరణ పత్రాలు సమర్పించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధి కారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్బీఐ ఎల్డీఓ యశ్వంత్ సాయి మాట్లాడుతూ బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందొచ్చని తెలిపారు. జిల్లా పరిధిలోని బ్యాంకర్లు ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని అర్థం చేసుకొని వీలైనంత త్వరగా ఖాతాదారుల నామినీ లేదా కుటుంబ సభ్యులకు ఈ సమాచారం చేరవేసి డబ్బులు పొందేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా హాజరైన వివిధ బ్యాంకుల మరియు ఎల్ఐసి ఖాతాదారుల కుటుంబ సభ్యులకు సెటిల్ మెంట్ పత్రాలను అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, యూబీఐ ఛీఫ్ మేనేజర్ విశాల్, ఎస్బీఐ ఛీఫ్ మేనేజర్లు మహేష్, వేంకటేశ్వర్లు, ఎల్ఐసి నోడల్ అధికారి రవీందర్, కేడిసిసిబి ఏజిఎం మహేష్, బ్యాంకు అధికారులు ప్రశాంత్, ప్రీతమ్, రవీంద్ర, ఎఫ్ఎల్సీ మధు సూదన్, సిఫెల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## బీర్ పూర్ మండల సర్పంచ్‌ల నూతన కార్యవర్గం

**బీర్ పూర్ ప్రభాత వార్త.**

బీర్ పూర్ మండలం లో మండల సర్పంచుల నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకుని, మండల ఫోరం అధ్యక్షుడిగా తుంగూరు గ్రామానికి చెందిన సర్పంచ్ రాజగోపాల్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల సర్పంచుల కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా రంగసాగర్ సర్పంచ్ బోడ సాగర్, ప్రధాన కార్యదర్శిగా బీర్పూర్ గ్రామ సర్పంచ్ అలమట్ల హరీష్, ఉపాధ్యక్షులుగా శ్రీలత రాజ్ కుమార్, కోశాధికారిగా చర్లపల్లి సర్పంచ్ మసీద్ తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన రాజగోపాల్ రావు మాట్లాడుతూ మండలంలో సర్పంచులంతా ఐక్యంగా ఉండి గ్రామాల అభివృద్ధికి నిధుల విడుదల కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని, అన్ని గ్రామాల అభివృద్ధి మన ధ్యేయమని



తెలిపారు. నూతన సర్పంచ్ల ఫోరం సభ్యులుగా ఎన్నికైన సర్పంచులు అందరికీ మండల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## వార్డు సభ్యుల ఫోరంలో ఎన్నిక జరగలేదు

**చొప్పదండి ప్రభాతవార్త,**

మండల, జిల్లా స్థాయి వార్డు సభ్యుల ఫోరం ఎన్నికలు జరగలేదని పలువురు వార్డు మెంబర్లు పేర్కొన్నారు కొందరు కావలసికొని వార్డు సభ్యుల ను సంప్రదించకుండా పేర్లను ప్రకటించుకున్నారని తెలిపారు త్వరలోనే జిల్లా మండల స్థాయిల వార్డు సభ్యుల ఫోరంలో ఏర్పాటు చేస్తారని వార్డు మెంబర్ కుమ్మరి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు గతంలో పనిచేసిన పిరిశెట్టి కొమురయ్య సంఘం తమ ఆధ్వర్యంలోని స్థాపించుకున్నామని తెలిపారు త్వరలోనే అన్ని కమిటీలను పూర్తి చేస్తామని అందరి వార్డు సభ్యులను సంప్రదించిన తర్వాతనే ఎన్నిక చేస్తామని పలువురు వార్డు సభ్యులు తెలిపారు కొందరు ప్రకటించుకున్న ఎన్నిక చెల్లదనిపేర్కొన్నారు

# గంగాధర్‌కు స్వర్ణకంకణ బహూకరణ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**

. హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక ఆకాశ్ ఇంటర్నేషనల్ సేవ సంస్థ 25వ రజతోత్సవ వేడుకల్లో జగిత్యాల వాసి అడ్లగట్ట గంగాధర్‌కు స్వర్ణకంకణ బహూకరణ ఘనంగా జరిగింది. డిసెంబర్ 21న జరిగిన ఈ కార్యక్రమం, విద్యా, నృత్యం మరియు గానం వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభ చూపిన మేధావులను సన్మానించే ప్రత్యేక దృశ్యాన్ని అందించింది. ఆకాష్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ సలహాదారు దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ గొప్ప సాధనకు గొప్ప గుర్తింపు తెలంగాణకు గర్వకారణమైన అడ్లగట్ట గంగాధర్, అబాకస్ 2.0 సిస్టమ్‌ను విప్లవాత్మకంగా అభివృద్ధి చేశారు. 10 చేతివేళ్లతో 34 అంకెల జమ తీసివేత, 100 ఎక్కువలు




సులభంగా చదివే బ్రెయిన్ ట్రైనింగ్ పద్ధతిని సృష్టించి, పిల్లల మెదడు శక్తిని అపారంగా పెంచే విధానాన్ని అందించారు కొనియాడారు.

ఈ అసాధారణ కృషికి స్వర్ణకంకణ ధారణతో ప్రత్యేక సన్మానం అందించడం ద్వారా ఆయన సాధనలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఘనంగా జరిగిన ఈ రజతోత్సవ వేడుకల్లో మాజీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచార్య, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి పాల్గొన్నారు. సేవా రంగంలో 25 సంవత్సరాల మైలురాయిని జరుపుకున్న ఆకాశ్ ఇంటర్నేషనల్, ఇలాంటి ప్రతిభావంతులను గౌరవించడం ద్వారా సమాజానికి స్ఫూర్తిని ప్రసాదిస్తోందిమాజీ స్పీకర్ కొనియాడారు.

## అంజన్న ఆలయంలో సమ్మక్క భక్తుల రద్దీ

**మల్యాల ,ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి మంగళవారం భక్తులు పోటెత్తారు, సమ్మక్క జాతర నేపథ్యంలో కొండగట్టు అంజన్న దర్శనానికి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా మారాయి, సాధారణంగా వచ్చే భక్తులతో పాటు సమ్మక్క కు వెళ్ళే భక్తుల పెద్ద ఎత్తున రాకతో ఆలయం భక్తులతో నిండిపోయింది, శ్రీ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ లైన్ లో బారులు తీరగా, రద్దీ పెరగడంతో వాహన పూజల కేంద్రం, బేతాల స్వామి ఆలయం వరకు భక్తుల సందడి నెలకొంది, భక్తుల రద్దీకి తోడు వాహనాల రద్దీ కూడా పెరగడంతో వై జంక్షన్ సమీపంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఏఈఓ హరిహరనాథ్ తోపాటు సూపరిండెంట్లు ఎప్పటికప్పుడు భక్తులకు ఏర్పాట్లను పర్యవేక్షించారు,

# మాఘ అమవాస్య జాతరను ఘనంగా నిర్వహించాలి

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-జాతర ఏర్పాట్లపై సమావేశానికి హాజరు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :

వేములవాడ అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో జనవరి 18న జరిగే మాఘ అమవాస్య జాతరను అత్యంత వైభోపోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మంగళవారం మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో జాతర ఏర్పాట్లపై అధికారులు నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్బంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జాతరకు 40వేల నుండి 50వేల వరకు భక్తులు తరలిరానున్న నేపథ్యంలో ఘనంగా ఏర్పాట్లు చేయలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మంచినీరు, బస్సు, వైద్యం, తాత్కలిక మరుగుదొడ్లు, పారిశుద్ధం, విద్యుత్, పోలీస్బందోబస్తు వంటి అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలన్నారు. ఆలయ పరిసరాలలోకి రాగానే రామనామ స్మరణ, మానసిక ప్రశాంతత కలిగేలా అలంకరణ చేయాలని అధికార యంత్రాంగానికి సూచించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న రాతి గుండ్లకు రాముడి చిత్రాలతో పాటు ఆధ్యాత్మిక శోభ విలాసిల్లేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ఆలయ ఆవరణలో తాత్కలికంగా సీసీ కెమెరాలతో పాటు శాశ్వతంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాతరను విజయవంతం చేయాలని చెప్పారు. అంతకుముందు ప్రధాన ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తిరునహరి కృష్ణ,రంగనాయకుల శ్రీనివాస్, లక్ష్మణ్ స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అశీర్వాదాలను అందించారు. వేములవాడ ఆలయ ఈవో రమాదేవి స్వామివారి కండువాతో సన్మానించి ప్రసాదం అందించారు.

**కల్యాణ మండపం నిర్మించాలి**



ఆలయం ఆవరణలో పేద ప్రజలు పెళ్లిలు జరుపుకునేందుకు రూ.30లక్షలతో కల్యాణ మండపం నిర్మించాలని అధికారులకు సూచించారు. అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కల్యాణ మండపంతో పాటు ప్రత్యేక వంటశాలను ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా స్వామివారికి మొక్కులు చెల్లించుకునే భక్తులకు కోరిన కోరికలు తీరడంతో పాటు ఆలయం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే ఆలయానికి సంబంధించిన భూమిని అక్రమంగా ఎవ్వరు అక్రమించిన వెంటనే వాటిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ వరలక్ష్మి కి సూచించారు. ఆలయ గుట్టపై భక్తుల నీటి సౌకర్యార్థం 50వేల లీటర్ల వాటర్ట్యాంక్ నిర్మించాలన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ఆగిపోయిన బీటీ రోడ్డు పనులు వెంటనే పునరుద్ధరించాలని అదేశాలను ఆదేశించారు. సదరు కాంట్రాక్టర్తో ఫోన్లో మాట్లాడి మరో రెండు రోజుల్లో పనులు ప్రారంభించాలని ప్రభుత్వ విప్ సూచించారు. లేదంటే తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు వివరించారు. ఇక్కడ వేములవాడ ఆలయ ఈవో రమాదేవి, సర్పంచ్ సన్నాల లకార్యెడ్డి, చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో స్నిగ్ధ, మండల వైద్యాధికారి వేణుమాధవ్, సెస్ ఏఈ దివ్య, ఏఈవో శ్రావణ్, సూపరిండింటెంట్ వేంకటప్రసాద్, ఈఈ రాజయ్య, డీఈ మహిపాల్రెడ్డి, ఏఈ రామకిషన్రావు, ఇంచార్జీ శంకర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, డైరెక్టర్ మల్లారెడ్డి, డిపో మేనజర్, వార్డు సభ్యులు, అలయ అధికారులు పాల్గొన్నారు.

# చల్మెడ ఆరోగ్య భీమా.. ఆటో డ్రైవర్ల ఆరోగ్యానికి ధీమా

**- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్,**

**బిఆర్ఎస్ వేములవాడ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**- ఆటో డ్రైవర్లకు ఆరోగ్య బీమా కార్డులు అందజేత**

వేములవాడ, ప్రభాతవార్త:



చల్మెడ ఆరోగ్య భీమా... ఆటో డ్రైవర్ల ఆరోగ్యానికి ధీమా అని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ వేములవాడ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ నియోజక వర్గ పరిధిలో ఉన్న కోనరావుపేట, రుద్రంగి, చందుర్తి, వేములవాడ అర్బన్, రూరల్ మండలాలలో గల ఆటో డ్రైవర్లకు ఆరోగ్య భీమా కార్డులను మంగళవారం అందజేశారు. వేములవాడలోని శ్రీనివాస కల్యాణ మండపంలో ఆదివారం ఆటో డ్రైవర్ సోదరులకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా ఈ కార్డులను అందించారు. అనంతరం మాట్లాడుతూ 6 గ్యారెంటీలు, అబద్దపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్ల ఉపాధికి అడ్డు కట్ట వేసి మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేసి వారి జీవనోపాధిని ఆగమ్య గోచరంగా మార్చడంతో ఆటో డ్రైవర్లు తమ ఆటోలకు నెల నెల వాయిదాలు కట్టడానికి కూడా వారి కష్టం కావడంతో వారి కష్టాన్ని చూసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గొప్ప ఆలోచనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమాను ఉచింగా పార్టీ తరుపున అందజేశారని తెలిపారు. దీనికి మరింత తోడ్పాటు అందించడమే కాకుండా నియోజక వర్గంలోని ఆటో డ్రైవర్ సోదరుల ఆరోగ్యం బాగుండాలని దృఢ సంకల్పంతో చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా వారికి జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించి, వారికి ఆరోగ్య భీమా చేసి ఆత్మీయ భరోసా పేరిట డ్రైవర్ సోదరులతో కార్యక్రమం నిర్వహించి కార్డులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, జిల్లా అధ్యక్షులు ఆలె శ్రీనివాస్, బిఆర్టియు అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్, ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, మండల అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, నాయకులు నీలం శేఖర్, కొండ కనకయ్య, వాసాల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆశా వర్కర్ల ధర్నా

ప్రభాతవార్త కోనరావుపేట:

కొనరావుపేట మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు మంగళవారం తమ డిమాండ్ల పరిష్కారించాలని కోరుతూ ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించారు. డిసెంబర్ నెలలో నిర్వహించే లెప్రసీ సర్వేకు సంబంధించి అదనపు పారితోషికంపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంపై నిరసన వ్యక్తం చేశారు. గత మూడేళ్లుగా లెప్రసీ సర్వేతో పాటు పల్స్ పోలియో, స్థానిక ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన బకాయిలు నేటికీ చెల్లించలేదని ఈ సంధర్బంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు 18 వేలు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో సర్వేల విషయంలో ఆశాలు



గందరగోళానికి గురవుతున్నారని, అదనపు డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం తమను మోసం చేస్తోందని ఆరోపించారు. వీటి తో పాటు పిఆర్సీ ఎరియర్స్ విడుదల చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదో న్నతులు కల్పించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 50 లక్షల భీమా, రూ. 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని వారు కోరారు. ఆదివారాలు, పండుగ రోజుల్లో సెలవులు ప్రకటించాలని, పని భారం తగ్గించి ఆసుపత్రుల్లో ప్రత్యేక రెస్ట్ రూమ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ధర్నాలో 40 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## చందుర్తిలో ఆశా కార్యకర్తల నిరసన

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశా కార్యకర్తలు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రభుత్వం సర్వేల పేరిట ఆశా కార్యకర్తలను మోసం చేస్తుందని చందుర్తి మండల ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సిర్రం గాయత్రి అన్నారు. ప్రభుత్వం మళ్ళీ లిప్రాసి సర్వే నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేస్తుందని,గతంలో చేసిన పోలియో, ఎన్ సీడి సర్వే డబ్బులు ఇప్పటికి చెల్లించలేదని ఆ డబ్బులు చెల్లించిన తర్వాతనే మళ్ళీ సర్వేలు చేస్తామని హెచ్చరించారు, ఆశా కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని గత ప్రభుత్వాలు కూడా మోసం చేశాయని, ఈ ప్రభుత్వ కూడా ఆశా కార్యకర్తలను ఆదుకోవడం లేదన్నారు, ఇప్పటికైనా ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తలను ఆదుకోవాలని లేనిచో ఈనెల 27వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పొన్నం రేణుక , అరుణ, మమత, సుంకిపాక లక్ష్మి, తర్రె సుజాత ,గడ్డం జ్యోతి, మమత తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం

**-సన్మానిస్తున్న సెస్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ బీఆర్ఎస్ వార్డు సభ్యులను సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి, నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తమ పరిధిలో మౌళిక సదుపాయాలపైప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్డు సభ్యులు చెప్యాల శిరిష గణేష్, ఉప్పులూటి గణేష్లను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగంమహేష్, అల్లూరి గంగారెడ్డి, నాగులపల్లి రవి, గొళ్లెం నర్సింగ్, ఎనుగు రాజు, మణిదీప్, నరేందర్, విజేయ్, నరేష్, రాజేష్, సాత్విక్, మల్లయ్యలతో పాటు బీఆర్ఎస్నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా రేగుల రాజ్కుమార్ నియామకం

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ హైకోర్టులో భారత కేంద్ర ప్రభుత్వం తరుపున వాజ్ 1లు వాధించేందుకు వేములవాడ గ్రామానికి చెందిన న్యాయవాది రేగుల రాజ్కుమార్ను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగుతారని పేర్కొంది. రేగుల రాజ్కుమార్ హైకోర్టు న్యాయవాదిగా 2016 నుంచి కొనసాగుతున్నారు. దాంతోపాటు వివిధ బ్యాంక్ల లీగల్ అడ్వైజర్గా పని చేశారు. పలు ఆర్గనైజేషన్లలో కూడా లీగల్ అడ్వకేట్గా కొనసాగుతున్నారు. కాగా తన నియామకానికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్కు, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల రామారావుకు, బిజెపి రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి ఈ సందర్బంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ వాస్తవ్యుడైన రేగుల రాజ్కుమార్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులవ్వడం పట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ అభినందనలు తెలిపారు.

# ఆర్జీ-1 ఏరియాలో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాత వార్త:



సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2025ను ఆర్జీ-1 ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జియం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు ముఖ్య అతిథులుగా పాల్గొని సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ప్రభావిత ప్రాంత ప్రజలు, వారి కుటుంబ సభ్యులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్పత్తి-ఉత్పాదకత పెంపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి, ప్రమాదాలు లేని సింగరేణిగా సంస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంస్థల్లో సింగరేణి అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్న జియం, ఉత్పత్తిలో ఆర్జీ-1 ఏరియా తొలి స్థానంలో నిలవడానికి ఉద్యోగుల సమిష్టి కృషే కారణమన్నారు. భవిష్యత్తులోనూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రక్షణ పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే నీటి శుద్ధి కోసం 17 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మిస్తున్న ఎస్టీపీ పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. బొగ్గు రంగంతో పాటు థర్మల్ పవర్, సోలార్ ప్రాజెక్టులు, కీలక ఖనిజాల వంటి ఇతర రంగాల్లోనూ నూతన అవిష్కరణలతో సింగరేణి అడుగులు వేయనుందని జియం స్పష్టం చేశారు. వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, ఉత్తమ గృహాల ఎంపిక, వెల్ బేబీ షోలో ఎంపికైన వారికి, వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. పాఠశాల విద్యార్థులు, సేవా సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జియం క్వాలిటీ ఆర్జీ రీజియన్ సుజాయ్ ముజుందార్, అధికారుల సంఘం అధ్యక్షుడు బి. మల్లేష్, ఎస్ఓ టు జియం చంద్రశేఖర్, ఎసిఎంఓ డా. అంబిక, ఏజీఎం రాంమోహన్ రావు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు, మేనేజర్లు, సేవా-లేడీస్ క్లబ్ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచార వ్యయాలపై ఈసీ కఠిన హెచ్చరిక

### నివేదికలు ఇవ్వకపోతే పదవి పోయే ప్రమాదం!

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. కానీ.. అభ్యర్థులకు పరీక్ష ఇప్పుడే మొదలైంది. ప్రచార వ్యయాల వెల్లడిలో నిర్లక్ష్యం వహిస్తే గట్టి చర్యలు తప్పవని ఎన్నికల సంఘం స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. నామినేషన్ వేసిన రోజు నుంచి ఫలితాల ప్రకటనా వరకు రోజువారీగా చేసిన ఖర్చుల వివరాలను తప్పనిసరిగా వెల్లడించాలని ఆదేశించింది. నిర్ణీత గడువులోగా నివేదికలు సమర్పించకపోతే గెలిచిన అభ్యర్థులు పదవి కోల్పోయే ప్రమాదం ఉండగా, ఓడిన అభ్యర్థులపై మూడేళ్లపాటు అనర్హత వేటు పడనుంది.

**45 రోజులే గడువు**

నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుంచి ఫలితాల వెల్లడి వరకు చేసిన ప్రచార వ్యయాలను 45 రోజుల్లోగా ఎంపీడీఓలకు సమర్పించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.- తొలి దశ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు జనవరి 24లోగా- రెండో దశ అభ్యర్థులు జనవరి 27లోగా- మూడో దశ అభ్యర్థులు జనవరి 30లోగావ్యయ నివేదికలు అందజేయాల్సి ఉంటుంది. ఎంపీడీఓలు వీటిని పరిశీలించి ఎన్నికల సంఘానికి నివేదించనున్నారు. జనాభాతోనే ఖర్చుల హద్దులుపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార వ్యయ పరిమితులను గ్రామ జనాభా ఆధారంగా నిర్ణయించారు.- 5 వేల జనాభా పైబడిన గ్రామాల్లో సర్పంచి అభ్యర్థులకు గరిష్ఠంగా రూ.2.50 లక్షలు, వార్డు సభ్యులకు రూ.50 వేల వరకు ఖర్చు చేయవచ్చు.- 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచి అభ్యర్థులకు రూ.1.50 లక్షలు, వార్డు సభ్యులకు రూ.30 వేల వరకు మాత్రమే అనుమతి ఉంది. ఈ మొత్తాన్ని ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతాల ద్వారానే ఖర్చు చేయాలని ఈసీ ఆదేశించింది.

**గెలుపు-ఓటమి సంబంధం లేదు**

ఎన్నికల్లో గెలిచినా, ఓడినా.. ప్రతి అభ్యర్థి తన ప్రచార ఖర్చుల వివరాలను తప్పనిసరిగా వెల్లడించాల్సిందే. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి పోలింగ్ రోజు వరకు ఏ రోజు ఎంత ఖర్చు చేశారో నిర్ణీత ప్రొఫార్మాలో నమోదు చేసి ఎంపీడీఓలకు సమర్పించాలి. నివేదికలు ఇచ్చిన అనంతరం రశీదు పొందడం కూడా తప్పనిసరి.

**నివేదికలు ఇవ్వకపోతే అనర్హతే!**

ప్రచార వ్యయాల వెల్లడిలో నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల సంఘం ఎలాంటి సడలింపులు ఇవ్వదని స్పష్టం చేసింది. గెలిచిన అభ్యర్థులు నివేదికలు ఇవ్వకపోతే పదవి కోల్పోవాల్సి వస్తుంది. ఓడిన అభ్యర్థులపై మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కోల్పోయేలా అనర్హత వేటు పడనుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు గడువులు పాటించి ఖర్చుల వివరాలు సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు.

## జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూషకు ఘన సన్మానం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష ను జూలపల్లి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు ఆశించి గ్రామానికి మరింత సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒల్లాజీ స్వామి, వైష్ణవి, రవి, ముత్యాల కొంరయ్య, శ్రీనివాస్,

## సింగరేణి వార్షికోత్సవాల వేళ గని కార్మికుల నిరాశ!

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 36 ఏళ్ల చరిత్ర. కోట్లాది టన్నుల బొగ్గు ఉత్పత్తి. తెలంగాణ ఖజానాకు కీలక ఆదాయ వనరు. వేలాది కుటుంబాల జీవనాధారం. అయినా సరే..డిసెంబర్ 23 న జరిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ 136వ ఆవిర్భావ దినోత్సవం, ఈసారి సంబరాలకంటే కార్మికుల అసంతృప్తికి, ప్రభుత్వంపై ప్రశ్నలకు వేదికగా మారింది. వేదికలపై నాయకులు, అధికారులు అభివృద్ధి గణాంకాలు చదువుతుంటే, గనుల లోతుల్లో పనిచేసే కార్మికుల మనసుల్లో మాత్రం ఒకే ప్రశ్న ప్రతిధ్వనించింది!!లాభాల్లో ఉన్న సంస్థ.. కానీ కార్మికుడికి లాభం ఎందుకు కనిపించడం లేదు?2025 సంవత్సరానికి ప్రభుత్వం 34 శాతం లాభాల వాటాను ప్రకటించింది. అధికారిక ప్రకటనల్లో ఇది గొప్ప విజయంగా చెప్పుకొచ్చారు. కానీ పన్నుల కోతలు, ఇతర మినహాయింపుల తర్వాత కార్మికుల చేతికి వచ్చిన నికర మొత్తం మాత్రం ఆశించిన స్థాయిలో లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలో పనిచేసే కార్మికుడే తన కుటుంబ అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంటే, ఈ లాభాల ప్రకటనలు ఎవరి కోసం?గత సంవత్సరాలతో పోలిస్తే ఉత్పత్తి పెరిగినా, ప్రమాదాలు పెరిగినా, కార్మికుడికి అందుతున్న ఆర్థిక ప్రయోజనాలు మాత్రం అదే స్థాయిలో ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. "లాభాల లెక్కలు కాగితాల్లోనే ఉన్నాయి.. మా జీవితాల్లో మాత్రం కనిపించడం లేదు" అన్న ఆవేదన గట్టిగా వినిపిస్తోంది.

## మెగా ఉచిత పశువైద్య శిబిరం

**జూలపల్లి,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను పెంచాలని గ్రామ సర్పంచ్ పూలూరి ప్రశాంతి వేణుగోపాల్ రావు అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో జూలపల్లి మండలంలోని వడ్కపూర్ గ్రామంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం, గర్భకోశ వ్యాధి, చూడి పరీక్ష శిబిరం దూడల నట్టల నివారణ మందులు త్రాగించిడం జరిగింది. ఈ సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ వల్లే మేలు జాతి ఆడదూడలు జన్మిస్తాయని పాడి రైతులు కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని పశు వైద్యులు డాక్టర్ అజరుద్దీన్ సూచించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా సూపర్ వైజర్ రాఘవ రైతులకు కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి పెరుగుతుందని, మేలుజాతి దూడలు జన్మిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అజరుద్దీన్ పశువులకు చికిత్స నిర్వహించి తగు మందులను అందించారు. పశుగణాభివృద్ధి శిబిరంలో గర్భకోశం వ్యాధి చికిత్సలు.39 కృత్రిమ గర్భధారణ.5 దూడలకు నట్టల నివారణ మందులు.34 పశువులకు సాధారణ చికిత్స..23 అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగురం శారద రాజేశం, వార్డు పశుసంవర్ధక శాఖ సిబ్బంది మల్లేశం, పాడి రైతులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## జాతీయస్థాయి కరాటే పోటీలలో నోబెల్ విద్యార్థుల ప్రతిభ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి కరాటే పోటీలలో పెద్దపల్లి జిల్లా పెద్దకల్వలలోని నోబెల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం హనుమకొండలోని జకీరియా ఫంక్షన్ హాల్‌లో బీఎమ్ఆర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్ 14 కటాస్ విభాగంలో శ్రీధర్మతేజ్, మనీష్ కృష్ణ, వెంకటేష్, శ్రీహాన్, హర్షన్, వెంకటరమణ, జస్వంత్, మహేష్‌లు బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ ఈ.మోహన్ రాజా, మాస్టర్ కత్ర వెంకటేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## తెలంగాణ మాదిగ యువజన జేఏసీ జిల్లా ఉపాధ్యక్షునిగా చాట్ల విగ్నేష్

మైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



తెలంగాణ మాదిగ యువజన జేఏసీ జిల్లా ఉపాధ్యక్షునిగా కేకే నగర్‌కు చెందిన చాట్ల విగ్నేష్ నియమితులయ్యారు. తెలంగాణ మాదిగ యువజన జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కండె సాగర్ ఆధ్వర్యంలో కమిటీలు వేస్తున్నారు. ఇందులో భాగంగా యువజన విభాగం జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చాట్ల విగ్నేష్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. తనను నియమించినందుకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కండె సాగర్‌కు చాట్ల విగ్నేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.రాజు, సంతోష్, వినయ్ తదితరులున్నారు.

## తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

### -కేక్ కట్ చేసిన అదనపు కలెక్టర్ వేణు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో మినీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణు హాజరై కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఏసుక్రీస్తును కులాలకు, మతాలకు ఆపాదించకూడదని, అతను ప్రేమ మూర్తి, శాంతి స్వరూపుడని, ఈ దేశానికి ప్రేమను పంచినారని అన్నారు. ఈ సందర్భంగా అందరూ ఉద్యోగులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్జీవోల సంఘం కులమతాలకు అతీతంగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లల విన్యాసాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కోశాధికారి శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రకాష్, ఉపాధ్యక్షులు కొమురయ్య, పెద్దపెల్లి అర్బన్ కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, రాజేష్, కార్యవర్గ సభ్యులు శిల్ప, సౌమ్య పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

నూతనంగా గెలిచిన మండల కేంద్రంలోని సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి, స్థానిక వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్ లకు పట్టణ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి చిత్రపటాలను అందజేసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరజ సతీష్రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్దే ధ్యేయంగా పాలకవర్గం పని చేస్తుందని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామం లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఎలాంటి సమస్యలైన తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు అంకం భూమయ్య, ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి (బట్టల), ఉపాధ్యక్షులు గాజేంగి హనుమండ్లు, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి చౌటపెల్లి రఘునన్దద, ఏనగాంధుల



సుదర్శన్, చౌటపెల్లి తిరుపతి, అందే లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఏనగందుల శంకర్, గూడూరి రాజన్న, సామల వీరాస్వామి, యూత్ సభ్యులు అంకం గణేష్, అంకం రాజు, అంకం అరుణ్, ఎనగందుల సాయికృష్ణ, చౌటపెల్లి హర్షిత్, అనుమల్ల రఘు, సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణ స్థల పరిశీలన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో నీ అంగన్వాడి కేంద్రాల ను మంగళవారం పిడి బోనగిరి నరేష్ సందర్శించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో మంజూరైన మండల కేంద్రంలోని నల్లగుట్ట వద్ద అంగన్వాడి 1 కేంద్రానికి మంజూరైన భవన నిర్మాణ స్థలాన్ని స్థానిక సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణం తొందరగా ప్రారంబ్నిచేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కి సూచించారు . ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల లకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేసేలా మంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు ముస్కు రవళిక శ్రీపాల్ రెడ్డి, ఒకటవ వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, అంగన్వాడి టీచర్ కనుకుట్ల ఉమారాణి , స్థానికులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో బస్‌స్టాండ్ నిర్మాణం కోసం భూమి పూజ

బుగ్గారం ప్రభాత వార్త:



బుగ్గారం మండల కేంద్రంలోని 12వ వార్డు మెంబర్ జక్కుల లింగన్న తన సొంత డబ్బులతో బస్ స్టాండ్ నిర్మాణం కోసం వార్డ్ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. వార్డ్ మెంబర్ గా పోటీ చేసి ప్రచారంలో ప్రజలు స్థానిక వాటర్ ట్యాంక్ వద్ద బస్ స్టాప్ కొరకు బస్ స్టాండ్ ఏర్పాటు చేస్తే గెలిపిస్తామని అనగా లింగన్న హామీ ఇచ్చి వార్డ్ నెంబర్ గా గెలిచిన తర్వాత సొంత డబ్బులతో బస్ స్టాప్ కొరకు బస్ స్టాండ్ నిర్మాణం చేపిస్తానని ప్రజల సౌకర్యార్థం కొరకు వార్డ్ మెంబర్ ప్రమాణ స్వీకారానికి ముందు వాటర్ ట్యాంక్ వద్ద వార్డు ప్రజలతో కలిసి బస్ స్టాండ్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. వార్డ్ ప్రజలు ఇచ్చిన మాట ప్రకారం నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంలో లింగన్నను గ్రామ ప్రజలు తదితరులు అభినందించారు.

## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి నూతన సర్పంచ్ మేకల రోజారాణి విజయ్ కుమార్ మంగళవారం గ్రామంలోని నూతన గ్రామ పంచాయతీ ఆఫీస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగిలి శేఖర్, వార్డు సభ్యులు, గ్రామస్తులున్నారు. అనంతరం సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో నివాసముంటున్న పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులను సర్పంచ్ సన్మానించారు.

## బండపల్లి పంచాయతీ కార్యదర్శి బదిలీ

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం బండపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబును తంగళ్ళపల్లి మండలం బాలమల్లుపల్లె కు డిప్యూటేషన్ పై బదిలీ చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు, ఇటీవల పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు పై పలు ఆరోపణలు రాగా జిల్లా అధికారులు రమేష్ బాబును బండపల్లి నుంచి తప్పిస్తూ తంగళ్ళపల్లి మండలానికి డిప్యూటేషన్ కు పంపారు.

## జిపి కార్మికుని ట్రీట్మెంట్‌కు ఆర్థిక సాయం


కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలం మల్కపేట గ్రామానికి చెందిన జీపి కార్మికుడు కర్రోల్ల నర్సయ్య 20 రోజుల క్రితం వ్యవసాయ పనులు చేస్తుండగా కిందపడి బాక్ బోన్ విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. నరసయ్య నిరుపేద కార్మికుడు కావడంతో ట్రీట్మెంట్ కోసం డబ్బులు లేక పోవడంతో గ్రామస్తులు ట్రీట్మెంట్ కోసం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులకు పదివేలు అందించి మెరుగైన చికిత్స చేయించాలన్నారు. గ్రామస్తులు బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం తిరుపతి, బాలరాజు, ఇప్పవెంకటేష్, గణేష్, అంజయ్య, నాగయ్య, న నారాయణ, పర్షరాములు రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పల్లెల అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ తోనే పల్లెలు అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాంగ్రెస్ తోనే పల్లెలు అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్, బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు వెంకటేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరుగు దేవయ్య, ప్రశాంత్ వార్డు సభ్యులు పల్లె పరమేశ్వర్, రామన్న పేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యులు ఎర్ర కావ్యలు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగ్రామాలతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. నూతన పాలకవర్గానికి తన వంతు సహాయ సహకారలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## సామర్థ్యాలు పెంపొందించాలి

-ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి

బుగ్గారం ప్రభాత వార్త:



బుగ్గారం విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొం దించడానికి ఉపాధ్యా యులు కృషి చేయాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. మంగళ వారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ ఎల్ ఎస్) లో భాగంగా మూడవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో సామర్థ్యాలు పరీక్షించనున్నట్లు తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఐటమ్ బ్యాంక్ కచ్చితంగా ఉండాలన్నారు. దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 26న మూడవ తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈలోపు పాఠశాలల్లో విద్యార్థులకు మూడు మాక్ టెస్ట్ లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, సి ఆర్ పి పురుషోత్తం, ఆర్పీలు రాజేష్, తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ నక్క స్రవంతి జమలాకర్ లకు ఘన సన్మానం. మండలంలోని 27 గ్రామపంచాయతీలో వెనుగుమట్ల సర్పంచ్ గా గెలుపొందిన నక్క స్రవంతి ఎమ్మెస్సీ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ చేసిన ఉన్నత విద్యవంతురాలని గ్రామ ప్రజలు ఆలోచించి 694 ఓట్ల ఆధిక్యంతో గెలిపించడం సంతోషకరమని అన్నారు. నూతన సర్పంచ్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మంగళవారం రోజున కలిసి నూతన సర్పంచ్ కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నక్క స్రవంతి మాట్లాడుతూ ప్రజలు అందించిన ఆశీస్సులతో ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దోమల మహేందర్, పోరెడ్డి శైలేందర్, వాసం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును మంగళవారం గొల్లపల్లి సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డాక్టర్ బోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 31 వరకు అన్ని గ్రామాలలో కొనసాగుతుందన్నారు. 2500 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్టు పశువైద్యాధికారి రవీందర్, సిబ్బంది గంగాధర్, రాజశ్రీ, రవి, రమేష్, నిశాంత్, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు



# కాకా మెమోరియల్ టీ-20 క్రికెట్ షురూ

## ⬟అలుగునూర్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పోటీలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో గల కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ వెలిచాల జగపతి రావు మెమోరియల్ గ్రౌండ్లో కాకా వెంకటస్వామి స్మారకార్థం జరుగుతున్న టీ-20 క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్లో మొదటిరోజు మంగళవారం రెండు మ్యాచ్లు జరిగాయి.మొదటి మ్యాచ్లో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జట్లు తలపడగా.. కరీంనగర్ జట్టు మొదట ఫీల్డింగ్కు దిగింది. రాజన్న సిరిసిల్ల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 104 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. ఈ జట్టులో టీ రాజు 27 పరుగులు చేయగా, కరీంనగర్ జట్టులో కెప్టెన్ సాత్విక్ 4 ఓవర్లలో 14 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. అనంతరం చేజింగ్కు దిగిన కరీంనగర్ జట్టు కేవలం 16.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది, ఈ జట్టులో సాత్విక్ 46 పరుగులు చేశాడు. అల్ రౌండ్ ప్రతిభతో రాణించిన సాత్విక్కు మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. రెండో మ్యాచ్లో జగిత్యాల, పెద్దపల్లి జిల్లా తలపడ్డాయి. టాస్ గెలిచి జగిత్యాల జట్టు బాటింగ్ ఎంచుకొని 18ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేసింది. జగిత్యాల జట్టులో నితిన్ రెడ్డి 36పరుగులు, విఘ్నేశ్ 34 పరుగులు చేయగా, పెద్దపల్లి జట్టులో రాహుల్13 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం బాటింగ్కు దిగిన పెద్దపల్లి జట్టు 3బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని సొంతం చేసుకుంది. పెద్దపల్లి జట్టులో జునైద్ 45 పరుగులు చేయగా, బౌలింగ్లో అద్భుత ప్రదర్శన చేసినందుకుగానూ రాహుల్ మాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నాడు. కాగా రెండోరోజు బుధవారం ఉదయం రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి.. మధ్యాహ్నం కరీంనగర్, జగిత్యాల జిల్లాల జట్లకు పోటీలు ఉండనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెలిచాల ఆగంరావు, వైస్ ప్రెసిడెంట్ కోడూరి మహేందర్ గౌడ్, పీ మనోహర్ రావు, సెక్రెటరీ ఎన్ మురళీధర్ రావు, ఈసీ మెంబర్లు హరికృష్ణ గౌడ్, ఆర్ సాగర్ రావు, సీహెచ్ అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని నిరక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

■రూ.40 లక్షలతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

■కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని నిరక్ష్యం చేస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ రాజ్య సభ ఎంపీ దామోదర్ రావు నిధుల నుండి రూ.40 లక్షలు మంజూరు అవగా.. ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..మొదటగా మెట్ పల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.40 లక్షలు మంజూరు ఇచ్చిన బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయితేనే పేద మధ్యతరగతి విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళల ముందుంటుందని,విద్య, వైద్యం,మౌలిక వసతుల కోసం అవసరమైన నిధులను తెచ్చేందుకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమవుతోందని,ప్రజల అవసరాలను విస్మరించి,అభివృద్ధిని నిరక్ష ్యంల్ల చేస్తున్న కాంగ్రెస్ పాలనకు భిన్నంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజల కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.మెట్ పల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి పనులు పూర్తయ్యాక విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని, ఇది ఈ ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ నీత,మున్సిపల్ కమిషనర్ తోగిటి మోహన్, ఎంఈవో మేకల చంద్రశేఖర్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవారామ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామానుజం,నాయకులు ఆకుల ప్రవీణ్, మొరపు తేజ,బర్ల రమేష్,బంగారుకాళ్ల కిశోర్,గజం రవి,మన్నెఖాన్,మార్గం హన్మండ్లు,తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత సమ్మేళనమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రభాతవార్త కొనరావుపేట:** ప్రజా ప్రభుత్వం సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారుమంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారువారు మాట్లాడుతూ సాటి మనుషుల మధ్య ప్రేమ, సమాజ శాంతి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గొప్ప బోధన అన్నారు ప్రజా ప్రభుత్వం సర్వ మతాలను సమానంగా గౌరవిస్తూ, సర్వమత సమ్మేళనానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారుపేదలసంక్షేమమేపరమావధిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారుగత 40సంవత్సరాలుగా తాను క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడంజరుగుతుందనితెలిపారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారుమొన్నటి రోజున హైదరా బాద్‌లోని ఎల్బీ స్టేడి యంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున సేమి క్రిస్మష్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మస్కూరి కాశీరాం బోయిని దేవరాజు. అంబటి చైతన్య. పశువుల పోశయ్య. ఉప సర్పంచ్ రేవతి. సింగల్ విండో డైరెక్టర్ వెంకన్న.అజీమ్ పాషా.నాగరాజు లింబయ్య. ప్రభాకర్ మాజీ ఎంపిటిసి గొట్టే రుక్మిణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా నాయకులు చందనగిరి గోపాల్ మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారితదితరులు పాల్గొన్నారు

# 6 కోట్ల రూపాయలతో రోడ్ల ఆధునికరణ

⊙ సెంట్రల్ లైటింగ్ ఐలాండ్స్‌తో సుందరంగా చేస్తాం

⊙ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ రెండు చోట్ల ఐలాండ్స్ నిర్మాణం చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు వెచ్చించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డును స్థానిక నేతలతో కలిసి పరిశీలించి మాట్లాడుతూ రెండు చోట్ల అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాలయ కూడలి వద్ద 50 లక్షలతో ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడుతామని అనంతరం ఐలాండ్స్ ఏర్పాటు. చేపడతామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ మండలంపై సవతి తల్లి ప్రేమను చూపారని ఇక్కడ అభివృద్ధిని విమర్శించి గతంలో పాత తాలూకా గా ఉన్న ఈ ప్రాంతంలో నీ కార్యాలయాలను సైతం తరలించుకు పోయారని పోస్టుమార్టం తో పాటు అప్పటి ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఈ ప్రాంతంలో పాత తాలూకా గా గుర్తించి 1989 90 లో రెండు ఎకరాల స్థలం కేటాయించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే దానిని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఐబి కార్యాలయంలో ఆర్ అండ్ బి డి ఈ ఆఫీస్ విద్యార్థుల డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం ఏర్పాటు చేస్తే దానిని తరలించారని అన్నారు. ఇలా మండలంలో అనుకూలంగా ఉన్న అన్ని కార్యాలయాలను తరలించాలని పేర్కొన్నారు. ఐబి ఇరిగేషన్ త్రాగునీటి ఆర్డబ్ల్యూఎస్ సెక్షన్ కార్యాలయం నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గిట్ల ముకుంద రెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమను చూపి కార్యాలయాలను తీసుకువచ్చి ఏర్పాటు చేస్తే దాసరి మనోహర్ రెడ్డి వాటిని తరలించుకుపోయారని అన్నారు. రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దామని గతంలో పాత జెండా చౌరస్తా నుండి సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని మిగిలి ఉన్న పోలీస్ స్టేషన్ ఏరియా గజ బీన్ కార్ జగన్, హజారుద్దీన్ ఆస్పటల్ ఏరియా వడ్డెర కాలని, మేరావాడ, తదితర కాలనీలలో రోడ్లను పూర్తి చేపడతామన్నారు. పాత రహదారి సుద్దాల, రేగడి మదిగుంట, మియాపూర్, తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డున సైతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కాలంలో ఈ రోడ్లన్నీ పూర్తిచేస్తే సుల్తానాబాద్ 90!! అభివృద్ధి పూర్తయితుందని పేర్కొన్నారు. అలాగే 14 నుండి 15 కోట్ల రూపాయలతో అమృత 2.0 లో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్లైన్ల పనులు చేస్తున్నామని త్వరలోనే త్రాగునీటి సమస్యను సైతం పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లను తలపించే విధంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం చేపట్టి సుల్తానాబాద్ ను అతి సుందరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, గణేష్, రఫీక్, రాజయ్య, రవీందర్, ప్రభాకర్, ఫరూక్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి ఎమ్మెల్యే నివాళి

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ పొలాసలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి,జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ ప్రధాని చరణ్ సింగ్ చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ హరీష్ కుమార్ శర్మ,డీన్ భారతి,ఏడిఏ భాస్కర్,పోలాస సర్పంచ్ శంకరయ్య,మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి మహేశ్వర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,కట్టరాజేందర్,సురేందర్ నాయక్,చిర్ర నరేష్,ములసపు మహేష్,దమ్మ సురేందర్ రెడ్డి,దనేశ్వర్ రావు,రాజేశ్వర్ రెడ్డి, రాజిరెడ్డి మహేష్,హరీష్ గంగారెడ్డి,రామ్ రెడ్డి మల్లేశం,శాస్త్ర వేత్తలు,విద్యార్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక విమర్శించడం సిగ్గుచేటు

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం క్షమాపణ చెప్పాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు

మనకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నేతలు రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడం సిగ్గుచేటని, బే షరతుగా మంత్రి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సత్యం కెసిఆర్ కు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవి రామకృష్ణారావు మాట్లాడారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ డీపీర్ లా అండ్ ఆర్డర్, పింఛన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుదల వంటి కీలక అంశాలపై కెసిఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేయటం సరి కాదన్నారు. కేసీఆర్ ప్రెస్ మీట్ పెడుతే రోడ్ల మీద మీటింగ్ లకు సమాధానం చెప్పం అనడం సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞతకే వదులేస్తునమన్నారు. కేసీఆర్ రెండు సంవత్సరాలు బయటకు ఎందుకు రాలేదని ఎం చేసాడని కాంగ్రెస్ నాయకులు అనడం సిగ్గుచేటన్నారు. మోనం బలహీనత కాదు, అది మేధావి నాయకుల ఆయుధం అన్నారు. గాంధీ, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావు, డా. మన్మోహన్ సింగ్ వంటి మహానేతలు కూడాఅవసరమైన సమయంలో మోనాన్ని ఆయుధంగా మార్చుకొని చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. గత రెండేళ్లలో ప్రజలు బీఆర్ఎస్‌ను మర్చిపోయారన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఆయన ఖండించారు. హైడ్రా, మూసీ అక్రమ కూల్చివేతలు, బాణకచర్ల భూసేకరణ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేసింది బీఆర్ఎస్ కదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పథకాలు ప్రవేశపెట్టలేదని మంత్రి ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు కాంగ్రెస్ నాయకులకు



కనిపిస్తలేవా? అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి ్మ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, హరిత హారం, మెడికల్ కాలేజీలు, విదేశీ విద్యా స్కాలర్‌షిప్ వంటి పథకాలను గుర్తుచేసారు, ఇవన్నీ తెలియకపోవడమే కాంగ్రెస్ నాయకుల రాజకీయ అవగాహనకు నిదర్శనం అన్నారు. కవిత అంశాన్ని పదేపదే లాగి రాజకీయాలు చేయడం కాంగ్రెస్ నాయకులు బలహీనతకు నిదర్శనమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ సిద్ధాంతాలు నచ్చక కవిత పార్టీ నుండి వెళ్ళింది అది వారి వ్యక్తిగతం, దానిని రాదంతం చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో ఆమె కోడలు మేనకా గాంధీ కాంగ్రెస్ నుంచి విడిపోయితన స్వంత రాజకీయ ప్రయాణం ప్రారంభించారనే చరిత్రను కాంగ్రెస్ నేతలు మర్చిపోవద్దని జీవీ సూచించారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత రాజకీయ స్వేచ్ఛ సహజమని తెలిపారు. మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సత్యం కు ధైర్యం ఉంటేకెసిఆర్ లేవనెత్తిన అంశాలపై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల్లో తమ గౌరవాన్ని కాపాడుకోవాలంటే మోనంగా ఉండడమే మేలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్ గౌడ్, ముద్దసాని ప్రదీప్ రెడ్డి, శతారాజు యాదగిరి, సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఉషాకోయిల లక్షన్, సిరిశెట్టి రాజేందర్ గౌడ్, ఎనగందుల సుదర్శన్, నెల్లి శంకర్, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ మరియు మ్యాపింగ్ సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.వి ఎల్ ఆర్ గార్డెన్ లో జగిత్యాల నియోజకవర్గం ఓటర్ జాబితా మ్యాపింగ్ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జగిత్యాల జిల్లా నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ, డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను నూతన ఓటర్ జాబితాలలో జనవరి 13 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రాబోయే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఎలక్టర్ మ్యాపింగ్‌ను సమర్థవంతంగా చేపట్టాలని,



ఓటరు జాబితాల్లో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను జాగ్రత్తగా గుర్తించి సరిచేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అంత్యంత ప్రధాన్యతగా పరిగణించాలని, నిర్ధేశిత గడువు లోగా అన్ని దశలను పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా బ్లర్ ఫోటోలు ఉన్న ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తికి సంబంధించిన సమానమైన వివరాలతో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలను తప్పనిసరిగా పరిశీలించి సవరణలు చేపట్టాలని, బిఎల్ వో లకు, ఎమ్మార్వోలకు, డిటి లకు మరియు సూపర్ వైజర్లకు ఓటరు జాబితా పూర్తిగా తప్పులు లేకుండా సమర్థవంతంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

కర్షకులకు ఐదు వేల పెన్షన్ ఇచ్చి రైతును గౌరవించాలి

జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి



**రాయికల్ ప్రభాతవార్త:**రాయికల్ మండలం ఆలూరు లో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామంలోని అభ్యుదయ రైతులకు సర్పంచ్ నల్లాల స్వామి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి, పట్టేదార్ పాస్ బుక్ ఉన్నవారే రైతులుగా గుర్తించడం సరికాదు వ్యవసాయంలో కూలీలు లేకుండా పంట తీయడం అసాధ్యం రైతులకు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉన్నవారందరికి రైతు భీమా వర్తింప చేయాలి. వృత్తికి విరమణ లేని దేశానికి అన్నం పెడుతున్న కర్షకులకు ఐదు వేల పెన్షన్ ఇచ్చి రైతుకు గౌరవాన్ని ఇవ్వాలని కోరారు. పెట్టుబడికి ఒకటిన్నర రేట్లు దిగుబడి వచ్చినప్పుడే గిట్టుబాటు అవుతుంది కాని ప్రకృతి ద్వారా నష్టానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమం లో పెకుడ మహేష్, ఎలిపెద్ది రాజు, నారాయణ, మల్లయ్య, జనార్ధన్, మల్లారెడ్డి, చాంద్, రామచంద్రుడు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నాలుగు గుంటల స్థలం దానం

గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ తోడు ఉంటాం

దన్నపునేని వసంతరావు, వికాస్ రావు



**బీర్ పూర్ ప్రభాత వార్త.**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో తుంగూరు గ్రామానికి చెందిన దన్నపునేని వసంత్ రావుఅతని కొడుకు దన్నపునేని వికాస్ రావు వారు కలిసి తమ పుట్టి పెరిగిన గ్రామ సంక్షేమం కోసం గ్రామ అభివృద్ధి కోసం మేము సైతం తోడుగా ఉంటామని నిర్ణయించుకొని తుంగూరు గ్రామ అభివృద్ధికి నాలుగు గుంటల స్థలం వారి తల్లి సత్యమ్మ గారి జ్ఞాపకార్థంగా, గ్రామ అభివృద్ధి లక్ష్యంతో మొత్తం నాలుగు గుంటల స్థలాన్ని తుంగూరు గ్రామానికి దానంగా అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని తుంగూరు గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఏర్పాటు చేసే రోజున సభాముఖంగా చరవాణి ద్వారా ప్రజలకు తెలియచేసినట్టు తెలిపారు. ఈ స్థలంలో నుంచిరెండు గుంటల స్థలాన్ని గ్రామ మహిళా సంఘానికి, మరియు మిగిలిన రెండు గుంటల స్థలాన్ని గ్రామ ఆసుపత్రి అవసరాల కోసం వినియోగించుకోవడానికి కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ గతంలోనూ గ్రామ అభివృద్ధి కోసం 6 గంటల భూమి కేటాయించగా అందులో భవన నిర్మాణాలు చేశారు కానీ అధికారులు నాయకుల నిరక్ష్యం వలన వినియోగించు కోలేకపోయారని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తన తల్లిదండ్రుల కోరిక అని గ్రామం కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములుగా పాలుపంచుకోవడం భగవంతుడు తమకు ఇచ్చిన అదృష్టం అని మన గ్రామం మండలంలోని మేజర్ గ్రామమని గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో అందరం కలిసి ముందుకు వెళ్దామని తెలిపారు.

## రెండు బైక్‌లు ఢీ..ఇద్దరికి తీవ్ర గాయాలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్ర సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మానాల గ్రామానికి చెందిన గంగాధర్ (34) తన బైక్‌పై కోరుట్ల వైపు వెళ్తుండగా, కోరుట్ల రోడ్డు వైపు నుండి వస్తున్న బి. నర్సయ్య (45) బైక్ ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బి. నర్సయ్య కు తలకు తీవ్ర గాయం కావడంతో పాటు ముక్కు పగిలి రక్తస్రావమైంది. గంగాధర్ కుడి కాలు విరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు. 108 సిబ్బంది ఈఎంటీ (నిలీగి) మర్రి ప్రశాంత్, పైలట్ తోట నరేందర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వారిని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## నేరాలు 5.05 శాతం తగ్గింపు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జిల్లాలో గత సంవత్సర కాలంలో జిల్లా




పోలీస్ శాఖ నిర్వహించిన శాంతి భద్రతలు, నేర నియంత్రణ, ప్రజా భద్రత చర్యలు సాధించిన ప్రగతిని మంగళవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ వార్షిక ప్రెస్‌మీట్ ద్వారా వివరాలను వెల్లడించారు. గత సంవత్సరం జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని పండుగలు, ఎన్నికలు, జాతరలు, భారీ సమావేశాల సమయంలో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం జరిగిందని జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముఖ్యంగా హత్యలు, దోపిడీలు, చైన్ స్నాచింగ్, ఆన్‌లైన్ మోసాలు వంటి కేసుల్లో నేరస్తులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం అదే విధంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో కూడా గణనీయమైన పురోగతి సాధించామన్నారు మహిళలు, బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఇందుకోసం షీ టీమ్స్ , ఏ హెచ్ టి యు, భరోసా సెంటర్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలపై జరిగే నేరాల విషయంలో జీరో టాలరెన్స్ విధానం అమలు చేయడం జరిగిందని. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందనిఅదే విదంగా జిల్లా పోలీస్ శాఖ ద్వారా సురక్షిత ప్రయాణం, పోలీస్ పాఠశాల వంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడంలో విజయం సాధించామన్నారు టెక్నాలజీని వినియోగిస్తూ స్మార్ట్ పోలీసింగ్ దిశగా అడుగులు వేయడం సీసీటీవీ నెట్‌వర్క్, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంటూ జిల్లాలో శాంతిభద్రతలను అదుపులో ఉంచుతూ ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించడంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అహర్నిశలు కష్టపడి చేసిన సేవలు ఉన్నాయి అని వారి నిబద్ధతకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి, డిఎస్పి లు వెంకటరమణ, రఘు చందర్, రాములు ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో“బాల్ వివాహ్ ముక్త్ భారత్ “ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆశాల వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండల వైద్యాధికారికి వినతిపత్రం అందించారు. పనికి తగ్గ వేతనముతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. అంతే కాకుండా కుష్ఠ వ్యాధి కి సంబందించిన సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. వేతనముతో కూడిన సెలవులు ప్రకటించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగన్నపేటలో విద్యార్థి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన పర్ష ధనుష్ (17) ఇంటర్ సెకండియర్ చదివే విద్యార్థి సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పరిసర ప్రాంతాల ప్రజలు ఫ్యానుకు వేలాడుతున్న శవాన్ని చూసి ముస్తాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. తన కుమారునికి పుట్టుకతోనే షుగర్ వ్యాధితో పాటు ఫిట్స్ కూడా వస్తుండేదని అట్టి బాధ భరించలేకనే ఆత్మహత్యకు పాల్పడినట్లుగా తల్లి రాధ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## వార్డు సభ్యులకు బిజెపి నాయకుల సన్మానం




ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ముస్కాన్ పేట గ్రామ ఉపసర్పంచ్ దాసరి లావణ్య శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, సామ రమ శంకర్, ఎలుక రేణుకకనుకయ్యలను బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పినికాశి అనిల్, బూత్ అధ్యక్షులు శిరవేణి అంజి, సార రాజు, తుమ్మనపల్లి కమలాకర్ రావు, బిజెపి కార్యకర్తలు ఎల్లయ్య, శ్రీనివాస్, నరసయ్య, రాజయ్య, మల్లయ్య, పర్శరాం, వర్ధన్ పాల్గొన్నారు

## నూతన పాలకవర్గానికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని కందికట్కూర్ నూతన సర్పంచ్ చింతలపల్లి విజయమ్మ, వేణురావు, వార్డు సభ్యులను గ్రామ గొల్ల, కురుమ సభ్యులు మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ అమర్ గౌడ్ యాదవ సంఘం అధ్యక్షులు నక్క వెంకటి, ఉపాధ్యక్షులు ఐలయ్య, సభ్యులు భూమల్ల చిన్న మల్లయ్య, ఎల్లయ్య పోచయ్య, రాజనర్సు, బాలయ్య, ఐలయ్య, నక్క మల్లేశం, జక్కుల దేవయ్య పాల్గొన్నారు. . .

## దేశానికి వెన్నుముక రైతు

### మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

దేశానికి వెన్నుముక రైతని మాజీ ఎమ్మెల్యే పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పట్టెడు అన్నం పెట్టడానికి రైతులు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. సైనికులు దేశాన్ని కాపాడుతుంటే రైతన్నలు దేశానికి అన్నం పెట్టే బాధ్యత తీసుకుంటున్నారని అన్నారు. దేశ రక్షణలో సైనికులు ఎంత కీలకమో రైతన్నలు కూడా అంతే కీలకమని అన్నారు. అన్ని కాలాలకు తట్టుకొని ఆరుగాలం కష్టపడి అన్నం పెడుతున్న రైతులకు ఈ సందర్భంగా కోటి వందనాలు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని పలువురు రైతులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ

## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త



:రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష ్యమని సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల పరిధిలోని కొత్తపల్లి సబ్స్టేషన్ పరిధిలో కోటి రూపాయల వ్యయంతో 5 ఎంవిఆర్ ట్రాన్స్ఫారం తొలగించి దాని స్థానంలో నూతన 8 ఎంవిఆర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో నాలుగు గ్రామాల రైతులకు లో వోల్టేజ్ సమస్య తీరుతుందని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించడమే తమ లక్ష ్యమని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బుచ్చెల్లి బాలరాజు గౌడ్ లతోపాటు వార్డు సభ్యులు సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండల సర్పంచ్ల నూతన కార్యవర్గం ఎన్నిక.

.సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా రాజగోపాల్ రావు ఏకగ్రీవ ఎన్నిక

.బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో మండల సర్పంచుల నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకుని, మండల ఫోరం అధ్యక్షుడిగా తుంగూరు గ్రామానికి చెందిన సర్పంచ్ రాజగోపాల్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండల సర్పంచుల కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా రంగసాగర్ సర్పంచ్ బోడ సాగర్, ప్రధాన కార్యదర్శిగా బీర్పూర్ గ్రామ సర్పంచ్ అలమట్ల హరీష్, ఉపాధ్యక్షులుగా శ్రీలత రాజ్ కుమార్, కోశాధికారిగా చర్లపల్లి సర్పంచ్ మసీద్ తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన రాజగోపాల్ రావు మాట్లాడుతూ మండలంలో సర్పంచులంతా ఐక్యంగా ఉండి గ్రామాల అభివృద్ధికి నిధుల విడుదల కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని, అన్ని గ్రామాల అభివృద్ధి మన ధ్యేయమని తెలిపారు. నూతన సర్పంచ్ల ఫోరం సభ్యులుగా ఎన్నికైన సర్పంచులు అందరికీ మండల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.



సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, బ్రహ్మకుమారీస్ నిర్వాహకులు సుకన్య, లలిత, పద్మ, విజయ, శారద, తులసి, సుజాత, వార్డు సభ్యులు ఎగదండి స్వామి, చిలక ప్రశాంత్, కరువారి శంకర్, అక్కపల్లి శిరీష, అక్కపల్లి లత, ఎగదండి అర్జున్, ఈరబోయిన నరేష్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామాలుగా గ్రామాలను తీర్చిదిద్దుతాం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గాన్ని గ్రామీణాభివృద్ధికి మోడల్గా తీర్చిదిద్దుతామని జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. సర్పంచ్ల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలే ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శక పాలన అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కొనియాడారు. ఆలేరు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఐలయ్య అని, ఆయన సూచనల మేరకు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. సర్పంచ్ల అభినందన సభలో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిధులు, అధికారాలను గ్రామస్థాయికి చేరవేస్తున్నామని చెప్పారు. ప్రజాప్రతినిధులు ఐక్యంగా పనిచేస్తే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి ముందు నిర్వహించిన భారీ ర్యాలీ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఆలేరు పట్టణం గుండా సాగిన ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు. నినాదాలతో మార్మోగిన ర్యాలీతో నియోజకవర్గంలో రాజకీయ ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

## కంకర పరిచి ...కష్టాలు మిగిల్చి...

మోతె, డిసెంబర్ 24 ప్రభాత వార్త..

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన మోతె మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికీ తారు రోడ్డు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎన్నికలు వస్తూ పోతున్నా మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. మోతె మండల లోని నర్సింహాపురం గ్రామపంచాయతీ పరిధిలోని రంగాపురం తండాకు తారు రోడ్డు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 300 మందికి పైగా జనాభా, 270 మంది ఓటర్లున్న ఈ తండా, గ్రామపంచాయతీ కేంద్రానికి కేవలం రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్నా వెళ్లేందుకు సరైన రహదారి లేదు. తండాకు చేరుకోవాలంటే చెరువుకట్టపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో చెరువుకట్ట పై ప్రయాణం మరింత ప్రమాదకరంగా ఉంటుంది, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు తండాకు చేరకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు నిరసనగా 2018 శాసనసభ ఎన్నికల్లో రంగాపురం తండావాసులు మూకుమ్మడిగా ఎన్నికలను బహిష్కరించారు. తారు రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు ఓటు హక్కు వినియోగించబోమని నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అయినా నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. మూడైనా అధికారులు స్పందించి తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని రంగాపురం తండావాసులు కోరుతున్నారు.